
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

శుక్రవారం 04, ఆగస్టు 2023 | 16 పేజీలు




## మనోహరంగా రామయ్య కళ్యాణం





9వ పేజీలో...



# అపార నష్టం

**3,151 ఎకరాల్లో పంట నష్టం**

- ముంపునకు గురైన గ్రామాలు 84
- పునరావాస కేంద్రాలకు తరలిన 14,081 నిర్వాసితులు
- భారీ స్థాయిలో చనిపోయిన పశువులు
- జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న 203 గృహాలు, 223 రహదారులు
- వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర బృందం
- నష్టంపై క్షుణ్ణంగా వివరించిన కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి : ఇటీవల సంభవించిన భారీ వర్షాలకు గోదావరి వరదలకు జరిగిన అపార నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేసి నివేదికలు తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక బృందం గురువారం భద్రాచలం డివిజన్‌లోని బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాలతో పాటు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు

2 లో..





## ఎఫ్ఆర్ఓ హత్య కేసులో జిల్లా కోర్టు
# సంచలన తీర్పు

**నిందితులకు జీవిత ఖైదు**

**హర్షం వ్యక్తం చేసిన ఎఫ్ఆర్వో భాగ్యలక్ష్మి**

భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి : తెలంగాణ వ్యాప్తంగా సంచలనాత్మకం సృష్టించిన ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు హత్య కేసులో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కోర్టు గురువారం నాడు నిందితులద్దరికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.1000ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. వివరాలలోకి వెళితే .. గత సంవత్సరం నవంబర్ 22వ తేదీన చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామపంచాయతీ, ఎర్రబోడు అటవీ ప్రాంతంలో ఫారెస్టు ప్లాంటేషన్ పనులు పరిశీలించడానికి వెళ్లిన ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావును విచక్షణా రహితంగా ఇదే గ్రామానికి చెందిన గొత్తికోయలు మడకంతుల, పొడియం నంగ అనే వ్యక్తులు అతి దారుణంగా వేట కొడవళ్ళతో గొంతు కోసం హత్య చేశారు.

2వ పేజీలో...



నిందితులు



## నూతన మద్యం పాలసీ రిజర్వేషన్లకు..
# లక్కీ డ్రా



2 లో..

**మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఖరారు చేసిన కలెక్టర్**

ఖమ్మం, ఆగస్టు 3, ప్రభాతవార్త : 2023-25వ సంవత్సరానికి నూతన మద్యం పాలసీ ప్రకారం రిజర్వేషన్‌లను లక్కీడ్రా ద్వారా జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఖరారు చేశారు. గురువారం డీపీఆర్సీ భవనంలోని సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ త్రిసభ్య కమిటీ అధికారుల ఆధ్వర్యంలో కలెక్టర్ లక్కీ డ్రా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో 122 మద్యం దుకాణాలకు గాను ప్రభుత్వ ఆదేశాల మేరకు 40మద్యం దుకాణాలను గాను ప్రభుత్వ ఆదేశాల మేరకు 40 మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు తెలిపారు. ఇందులో గౌడ కులానికి 18(15శాతం), ఎస్సీలకు



16వ పేజీలో...

## ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ
- అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 3, ప్రభాతవార్త : ఏకాగ్రతతో చదివి ఉన్నతంగా ఎదగాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ఎన్ఎస్‌పి కాలనీ ప్రభుత్వ



16లో...

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

## డెంగ్యూతో ఉపాధ్యాయురాలి మృతి

డెంగ్యూ జ్వరం బారిన ఓ ఉపాధ్యాయురాలు మృతి చెందిన ఘటన పినపాక మండలంలో గురువారం చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని గడ్డిగూడెం గ్రామానికి చెందిన పోలెబోయిన ఉమారాణి(40) మణుగూరు మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు విధులు నిర్వహిస్తున్నారు.



16లో...

# అపార నష్టం...

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసిన ఛాయ చిత్ర ప్రదర్శనను క్షుణ్ణంగా పరిశీలించి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆధ్వర్యంలో నివేదికలు తయారు చేశారు. ఎడ తెరిపి లేని భారీ వర్షాలు, గోదావరి వరదలతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని, ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదల వల్ల దెబ్బతిన్న నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు జాతీయ విపత్తులు, హోం మంత్రిత్వ శాఖ సలహాదారు కునాల్ సత్యార్థి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ రమేష్‌కుమార్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ డిప్యూటీ డైరెక్టర్ భయా పాండే, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ శ్రీనివాసులు, ఆయిల్ సీడ్స్ డైరెక్టర్ డాక్టర్ పొన్నుస్వామి, ఐఈఎస్ రీజినల్ అధికారి ఎస్‌కే కుష్వా అధికారుల బృందం బూర్గంపహాడ్, అశ్వాపురం మండలాల్లో పర్యటించారు. బుధవారం రాత్రి ఐటిసికి చేరుకున్న అధికారులు గురువారం ఉదయం భారీ వర్షాలు, గోదావరి వరదల వలన జరిగిన నష్టాలపై ఐటీడీఏ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక భారీ వర్షాలకు, గోదావరి వరదలకు దెబ్బతిన్న ఇళ్లు, రహదారులు, పంటలు, లింకు రోడ్లు, పశుసంపద, మిషన్ భగీరథ పథకాలు, ఇరిగేషన్ చెక్ డ్యాంలను వివరించారు. అనంతరం బూర్గంపహాడ్ మండలం, గ్రామంలో పులేర్రువాగు, కొల్లుచెరువులు, గోదావరి వరదల వల్ల దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి అయ్యారు. అనంతరం బూర్గంపహాడ్ నుండి కుక్కునూరు వెళ్లే రహదారిలో కోతకు గురైన రహదారిని పరిశీలించారు. అక్కడి నుండి అశ్వాపురం మండలం ఆనందాపురంలో పర్యటించి, దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక గత నెలలో కురిసిన భారీ వర్షాలు వల్ల అధిక వర్షపాతం నమోదైనట్లు వివరించారు. భారీ వర్షాలు, గోదావరికి ఎగువ నదుల నుండి వచ్చిన వరదల కారణంగా గత నెల 20వ తేదీన భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వరద వచ్చినట్లు తెలిపారు. తదుపరి 26వ తేదీ నుండి 28వ తేదీ మూడవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించినట్లు చెప్పారు. వర్షాలు, గోదావరి వరదల వల్ల జిల్లాలోని 11 మండలాల పరిధిలోని 84 గ్రామాలు ముంపుకు గురైనట్లు తెలిపారు. ముంపుకు గురైన గ్రామాల ప్రజలను 44 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. ముంపుకు గురైన 4454 కుటుంబాలకు చెందిన 14081 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి, ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా రక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ఎన్డీఆర్ఎఫ్ టీములు, ఒక హెలికాప్టర్ అత్యవసర సేవలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 115 మంది గజ ఈతగాళ్లను, 85 నాటుపడవలు, 5 వేల లీటర్ల డీజిల్, 2 వేల లీటర్ల పెట్రోల్, అత్యవసర సేవలకు అందుబాటులో ఉంచామని చెప్పారు. చెరువుల పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండి అలుగులు పారుతుండటంతో ప్రమాదం వాటిల్లితే తక్షణమే రక్షణ చర్యలు చేపట్టేందుకు 15 వేల ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. రహదారులపైకి నీరు చేరిన ప్రాంతాల్లో ప్రజలు రవాణా చేయడం వల్ల ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నందున రవాణా సేవలు నిలిపి వేసేందుకు భారీ కేడింగ్ ఏర్పాటుకు 70 ట్రాక్టర్లు, 16 లారీలు, 6 క్రేన్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రానున్న మూడు నెలలకు సరిపోను నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచినట్లు చెప్పారు. 170 లైఫ్ జాకెట్లు, 118 లైఫ్ బాయిస్ అందుబాటులో ఉంచామని చెప్పారు. వరదల సహాయక చర్యలకు 23 మంది మండల ప్రత్యేక అధికారులు, 184 మంది గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, 548 మంది గ్రామపంచాయతీ స్థాయి అధికారులు, 7 మంది సెక్టోరియల్ అధికారులు, 42 మంది జోనల్ అధికారులు, 11 మంది మొబైల్ టీములను నియమించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. 103 ఆవాసాల్లో 11 చోట్ల మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరాకు మరమ్మత్తులు వాటిల్లినట్లు చెప్పారు. 6 మండలాల పరిధిలోని 9 గ్రామాల్లో 15 పశువులు, 19 మేకలు, 3030 కోళ్లు చనిపోయినట్లు చెప్పారు. 41 గృహాలు పూర్తిగాను, 162 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు చెప్పారు. 16 మండలాల పరిధిలోని 44 గ్రామాలకు చెందిన 1402 మంది రైతులకు 3151 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని 115 రోడ్లు మరమ్మత్తులకు గురైనట్లు చెప్పారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి 47 చోట్ల మరమ్మత్తులకు గురైనట్లు తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని 61 ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నట్లు చెప్పారు. అనంతరం అశ్వాపురం మండల పరిధిలోని ఆనందాపురం గ్రామంలో వరద ముంపు వల్ల దెబ్బతిన్న పత్తి పంటను అధికారుల బృందం పరిశీలించింది. రైతులతో ముఖాముఖి అయిన అధికారుల బృందం వరదలు సంభవించినా ముంపు వాటిల్లని పంటలు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వర్షాలు, గోదావరి వరదల వల్ల దెబ్బతిన్న పంటలు, రహదారులు క్షేత్రస్థాయిలో పరిశీలించామని, జరిగిన నష్టాలపై సమగ్ర నివేదికలు కేంద్ర ప్రభుత్వానికి అందచేయనున్నట్లు అధికారుల బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ వినీత్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా, పంచాయతీరాజ్ ఈఈ మంగ్యా, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, పశుసంవర్ధక శాఖ డిడి పురందర్, మిషన్ భగీరథ ఈఈలు తిరుమలేష్, నళిని పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్ర**

**రక్తహీనత తగ్గాలంటే అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలి**

**ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.అల్లెం అప్పయ్య**



**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నులిపురుగుల నివారణ దినోత్సవం వాయిదా పడగా గురువారం అల్బెండజోల్ మాత్రలు వేశారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమ వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరుగగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రంతో కలిసి డా. అప్పయ్య విద్యార్థినీ విద్యార్థులు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ పిల్లల్లో నులిపురుగుల కారణ్యం రక్తహీనత ఏర్పడుతుందని, దీని నివారణకు ఏడాది వయస్సు ఉన్న పిల్లల నుండి 18 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా వేసుకోవచ్చునని తెలిపారు. పిల్లలు భోజనం తినే ముందు చేతులను పరిశుభ్రంగా కడుగుకోవాలని, మట్టిలో ఆడినప్పుడు చేతి గోళ్లలో ఇరుక్కున్న మట్టిద్వారా కడుపులోకి వెళ్లి అనారోగ్యానికి కారణభూతమవుతాయని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, అప్పుడే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని ఆయన సూచించారు. రక్తహీనతకు మరో పెనుభూతమైన సికిల్ సెల్ రోగం కూడా ఎనిమియాకు కారణమని, ఈ వ్యాధితో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ములుగు జిల్లాలో మొదటి విడతగా గిరిజను విద్యార్థినీ విద్యార్థులకు రక్తపరీక్షలు చేయగా 25 మందికి ఉన్నట్లు గుర్తించినట్లు డా. అప్పయ్య వివరించారు. వర్షాకాలం సీజన్ అయినందున ఈగలు, దోమలు అధికంగా ప్రబలుతాయని, సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వేడి ఆహార పదార్ధాలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ పీహెచ్‌సి డా. శ్రీకాంత్, సిహెచ్ఓ సదానందం, పిహెచ్ఎన్ శోభ, హెచ్.వి పుష్పకుమారి, ఏఎన్ఎం పి. స్వర్ణలత, బి. స్వప్న, ఆశవర్కర్లు కె. మాధవి, బి. సరోజ, జి. శోభ, బి. కవిత, ఎన్. సౌజన్య, జి. ఇందిర, సిహెచ్. సంపూర్ణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరదల వల్ల ఇల్లు కోల్పోయిన వారికి చెక్కుల పంపిణీ

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో ఇటీవల వరదల వల్ల ఇల్లు కోల్పోయిన వారికి ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుండి ఒకరికి రూ.25వేలు చెక్కులను గురువారం ఐటీడీఏ పీఓ అంకిత్ అందించారు.

కాగా రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్‌రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్‌లు కూడ పీఓ అంకిత్‌తోపాటు కూలిపోయిన గృహాలను పరిశీలించి లబ్ధిదారులకు నేరుగా రూ.25వేల చెక్కులను అందించారు.

వరద బాధితులను ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మయ్య, తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు హత్యకేసులో జిల్లా కోర్టు సంచాలనాత్మక తీర్పు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇద్దరు నిందితులకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జీవిత ఖైదుతో పాటు రూ.1000ల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అయితే శ్రీనివాసరావు హత్య అనంతరం నిందితులపై చంద్రుగొండ పోలీసు స్టేషన్‌లో సీఆర్.నెంబర్ 165/22,యూ/ఎస్ 302,353,332 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో అటు ఫారెస్టు, పోలీసు అధికారులకు ఇటూ పోడుభూమి సాగుదారులకు యుద్ధ వాతావరణం కొనసాగింది. ఇటువంటి పరిస్థితుల్లో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు హత్య అధికారుల్లో ధైర్యం సన్నగిల్లుతున్న సమయంలో ప్రభుత్వ అధికారులకు మనోధైర్యం కల్పిస్తూ త్వరిత గతిన నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి కేవలం 8 నెలల వ్యవధిలో నిందితులకు శిక్ష పడేటట్లు పనిచేసిన పోలీసు అధికారులకు, ప్రభుత్వ న్యాయవాదులకు జిల్లాఎస్పీ డా.వినీత్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కేసులో త్వరిత గతిన సమర్ధవంతంగా పనిచేసిన ఇన్స్‌పెక్టర్ వసంతకుమార్, పీపీ పోసాని రాధాకృష్ణ, కోర్టు కానిస్టేబుల్ రవి, లైజన్ ఆఫీసర్ వీరబాబులను ప్రత్యేకంగా సత్కరించారు.

**-హర్షం వ్యక్తం చేసిన ఎఫ్ఆర్వో భార్య భాగ్యలక్ష్మి**

తన భర్త శ్రీనివాసరావు విధుల పట్ల అంకితభావంతో పనిచేసేవారని, అటవీ శాఖ భూములను కాపాడడంలో శక్తివంచన లేకుండా తన విధి నిర్వహణను నిర్వహిస్తుంటే అకారణంగా విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసిన నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించడంలో త్వరిత గతిన పోలీసు శాఖ అధికారులకు, న్యాయశాఖ అధికారులకు పేరుపేరున ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు భార్య భాగ్యలక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు. తన భర్త మరణం వార్త తెలిసినప్పటి నుండి తనకు తన కుటుంబానికి అండదండలుగా నిలబడి మనోధైర్యం కల్పించిన అటవీ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తన కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం తన భర్త ఉద్యోగ హోదాకు తగ్గట్టుగా తనకు డిప్యూటీ తహసిల్దార్ ఉద్యోగం కల్పిస్తూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తన భర్తను హత్య చేసిన కిరాతకులను యావజ్జీవ శిక్ష విధించడమే కాకుండా మరింత కఠినంగా శిక్షించాలని "ప్రభాతవార్త" ద్వారా అధికారులను కోరుతున్నట్లు తెలియజేశారు.

# నూతన మద్యం పాలసీ రిజర్వేషన్‌లకు లక్కీడ్రా

**(మొదటి పేజీ తరువాయి..)**

14(10శాతం), ఎస్సీలకు 8(5శాతం) మద్యం దుకాణాల్లో ఇప్పటికే ఏజన్సీ ప్రాంతంలో ఉన్న 6దుకాణాలు పోనూ మిగతా 2 దుకాణాలకు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశామన్నారు. 70శాతం అనగా 82మద్యం దుకాణాలు కులస్తులకు 4,116, 101, 18, 66, 2,77, 94, 17, 62, 110, 41, 67, 92, 6,ఠ1 నెంబర్ దుకాణాలు, ఎస్సీలకు 25, 34, 49,, 71, 24, 97,13,82,87,78, 99, 26, 111, 86, నెంబర్ దుకాణాలు ఎస్టీలకు ఏజన్సీ ప్రాంతంలో ఇపన్పటికే 6దుకాణాలు 117, 118, 119, 120, 121, 122నెబర్ వి రిజర్వ్ ఉండగా, గురువారం లక్కీ డ్రా ద్వారా 12, 21నెంబర్ దుకాణాలు కేటాయింపబడ్డాయిన ఆయన అన్నారు. నేడు (శుక్రవారం) నోటిఫికేషన్ విడుదల చేసి, దరఖాస్తులను స్వీకరిస్తామని ఈ నెల 18సాయంత్రం 6గంటలవ వరకు అన్ని పనిదినాలలో ధరఖాస్తులను స్వీకరణ చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, జిల్లా అబ్కారీ పర్యవేక్షకులు నాగేంద్రరెడ్డి, డీడీ, సాంఘీక సంక్షేమం కె సత్యనారాయణ, డీడీ గిరిజన సంక్షేమం కృష్ణానాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణీ జి జ్యోతి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి వేణుగోపాల్‌రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ వి రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలందరు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

**మహబూబాబాద్, ఆగస్టు03, ప్రభాతవార్త**

పిల్లలందరు 18సంవత్సరాల లోపు ఉన్నవారు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని గురువారం జిల్లాకేంద్రంలోని గుమ్మునూరు ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు మాత్రలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోకపోవడం వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం సంభవిస్తాయన్నారు. పిల్లలందరు భోజనానికి ముందు, మలమూత్ర విసర్జన తర్వాత తప్పకుండా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, వైద్యాధికారులు డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ రావుఫ్, డిఈవో రామారావు, ఐసి డిప్యూటీ డెమో కెవి రాజు, శ్రీనివాస్, కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

# 20న ఛలో ఇందిరాపార్క్ పోస్టర్ ఆవిష్కరణ



కార్పొరేషన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

తెలంగాణ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఇక్కడ అమరవీరుల స్థూపంవద్ద 20న ఛలో ఇందిరాపార్క్ పోస్టర్ ఆవిష్కరణ ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణా ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ 20న జరిగే ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారుల సంక్షేమం బోర్డు సాధన కోసం, ఆత్మగౌవరం కోసం, సామాజిక ప్రజాస్వామిక తెలంగాణాకోసం గత ఐదు సంవత్సరాలలుగా 119 నియోజకవర్గాల్లో ఉద్యమకారులను ఐక్యపరుస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్టసాధన కోసం 1200 మంది బలిదానం చేస్తే 600 మందినేన ప్రభుత్వం ఆదుకుందన్నారు. మలిదశ పోరాటంలో అనేక మంది ఉద్యమకారులు కుటుంబాలను వదిలిపెట్టి అనేకమంది ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లారని చెప్పారు. ఉద్యమాలతో సాధించుకున్న రాష్టంలో గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. త్యాగం చేసిన ఉద్యమకారులను ఆదుకోవాలని, అవకాశాలు లేకుండా తమ కుటుంబాలు గడపడం కూడా కష్టంగా జీవిస్తున్నారన్నారు. ఝార్ఖండ్ రాష్ట్రంలో ఉన్న విధంగా ఉద్యమకారుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే సీమాంధ్ర కార్పొరేటర్ల ఆధిపత్యం తగ్గుతుందని భావించామని కానీ అది మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేం దర్‌రెడిన్డ. ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్, ఆర్గనైజర్ సెక్రటరీలు కారింగుల నరేందర్‌గౌడ్, వీరస్వామి, గుడ్డేటి ఐలయ్య యాదవ్, నర్రా సంపత్, జిల్లా నాయకులు పాలకురిన్తకృష్ణ, అర్వపల్లి విద్యాసాగర్, తవిడిశెట్టి రామారావు, గోపగాని శంకర్‌రావు, గుంతేటి వీరభద్రం, బచ్చల పద్మచారి, అమరణ శ్రీను, దాసరి శ్రీనివాస్, గంగాధర్, పెరుగు వెంకటరమణ, దొడ్డా శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కె అబ్బాస్, ఎస్‌డి బురహన్, మస్తాన్, అడపా ప్రవీణ్‌కుమార్, ఎస్‌కె నాగుల్ మీరా, బివి బోడ, రమేష్‌నాయక్, బోడా భాస్కర్ నాయక్, కామ ప్రభాకర్, పుష్పరాజ్, రామకృష్ణ, ఆంజనేయులు , దనుష్, పల్లెపు సోమరాజు, రామకృష్ణ, సాగి వెంకన్న, ముత్యం, అంబేద్కర్, ప్రణయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సాధారణ భవిష్యత్ నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలు తొలగించాలి

కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వై.పద్మ, జిల్లా కార్యదర్శి వి.శ్యామ్‌సుందర్ డిమాండ్ చేశారు.గురువారం కామేపల్లి, కారేపల్లి మండలాలలో ముమ్మరంగా పర్యటించారు.ఉపాధ్యాయుల సమస్యలను అడిగితెలుసుకున్నారు.ఆయా సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 5న ఖమ్మం జిల్లా పరిషత్ ఎదుట నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శన విజయవంతం కోరుతూ ప్రచారం నిర్వహించారు.సంఘ సభత్వ నమోదు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ సాధారణ భవిష్యత్ నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలను తొలగించాలని కోరారు.ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, 2006 నుంచి 2022 వరకు జడ్పీ జీపీఎఫ్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీ చెల్లించాలని, రాష్ట్ర వ్యాప్తంగా జడ్పీ జీపీఎఫ్‌లో మిస్సింగ్ క్రెడిట్‌లో ఉన్న డబ్బులు సరిచేసి ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేయించాలని, బూస్టర్ స్కీం బకాయిలను చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి, కారేపల్లి మండల బాధ్యులు హరీష్, వెంకటేశ్వర్లు,మున్వర్, జి.విద్యాసాగర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షులుఖర్గేని కలిసిన ప్రవీణ్‌నాయక్

కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని ఢిల్లిలోని ఆయన నివాసంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్ కుమార్ నాయక్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఇల్లందు రిజర్వుడ్ నియోజకవర్గ స్దానాన్ని ప్రత్యేకంగా గుర్తించాలని,కాంగ్రెస్ పార్టీని వదలకుండా అధికార పార్టీ ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటూ పని చేస్తున్నామని, కార్యకర్తలు, ప్రజాభిప్రాయం మేరకే ఈ సారి ఇల్లందు అసెంబ్లీ సీటును కేటాయించాలని కోరారు.ఖర్గే బదులిస్తూ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో సీట్ల కేటాయింపు అనేది ప్రత్యేకంగా ఉంటుందని పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే వారికి మాత్రమే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారని ప్రవీణ్‌నాయక్ తెలిపారు.

## మంగాపురంలో యూత్ జుడో, బూత్ జోడో

తల్లాడ, ఆగస్టు 03, ప్రభాతవార్త



ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు తల్లాడ మండలంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్ అధ్యక్షతన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు హుస్సేన్ నాయక్ సమక్షంలో గురువారం మండల పరిధిలోని మంగాపురంలో యూత్ జుడో, బూత్ జోడో కార్యక్రమాన్ని డోర్ టూ డోర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటిను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాపా సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు, అమర్లపూడి నవీన్, తల్లాడ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగు నివారణ మాత్రలు పంపిణి

తల్లాడ, ఆగస్టు 03, ప్రభాతవార్త



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని అన్నారుగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన నులి పురుగు నివారణ మాత్రలను విద్యార్థులకు సర్పంచ్ మారెళ్ళ మమత చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నులిపురుగులు శరీరంలో ఉంటే అనేక వ్యాధులకు గురి కావాల్సి ఉంటుందని, ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే ఈ మాత్రలను విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు మాదినేని నరసింహారావు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలి




దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:

జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని దమ్మపేట పాత్రికేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం దమ్మపేటలో నిరసన ర్యాలీ నిర్వహించి రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ వెంటనే పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు మంజూరి చేయాలని, హెల్త్ కార్డులు మంజూరి చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు కేజీ టు పిజి ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలానికి చెందిన పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం చేసిన తాటి



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:

మండలంలోని కుడుములపాడు, నందిపాడు, రంగాపురం, గుమ్మడవల్లి ప్రాజెక్టు, కొత్తూరు, బచ్చువారిగూడెం, నెమలిపేట, గాండ్లగూడెం, అనంతారం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మమేకమై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రాష్టంలో చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జేష్ట సత్యనారాయణ చౌదరి, దాసరి నాగేంద్రబాబు, పొట్ట రాజులు, ముస్తఫా, సత్తిబాబు, పుచ్చకాయల రమేష్, వగ్గెల హేమంత్, సింహాచలం, రామారావు పాల్గొన్నారు.

### గిరిజన గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు

**అశ్వారావుపేట అర్బన్:** చెన్నాపురం, కోయరంగాపురం గిరిజన గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ రెండు సెంటర్‌లలో గర్భిణీలకు సామూహిక సీమంతపు వేడుకలను జరిపారు. తల్లిపాటు పట్టించు విధానం, తల్లిపాల ప్రాముఖ్యత, రోగ నిరోధక శక్తి ఏ విధంగా మెరుగుపడుతుంది, ఇతర లాభాలను వివరించారు. కావున పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకూ తప్పని సరిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గుర్రాలచెరువు గ్రామానికి చెందిన సంకుల సత్యనారాయణ పూరిల్లు ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో ఇంట్లోని గృహోపకరణాలు మొత్తం కాలిబూడిదయ్యాయి. బాధితులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. ఇద్దరు చిన్న పిల్లలు ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వెలిబుచ్చారు.

## 19 మంది మృతుల కుటుంబాలకు కందాళ ఆర్థిక సహాయం

నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:



ఇటీవల చెన్నారం, మంగ్రాజుపల్లికొత్తూరు, సుర్దేపల్లి, బోదులబండ, మంగ్రాజుపల్లి, అజయ్‌తండా, చెరువుమాధారం గ్రామాలలో వివిద కారణాలతో మృతి చెందిన 19 మంది మృతిని పురస్కరించుకుని గురువారం ఆయా గ్రామాలలోని మృతుల కుటుంబాలను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి విజయమ్మ, మనవడు ప్రియాన్ష్‌బాబు సందర్శించి పరామర్శించారు. ఆయా బాధిత కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను అందచేసారు. అలాగే, కందాళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెన్నారం, మంగ్రాజుపల్లికొత్తూరు, సుర్దేపల్లి, బోదులబండ, మంగ్రాజుపల్లి, అజయ్‌తండా, చెరువుమాధారం, రాజారామ్‌పేట గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల లోని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంకు గాను ప్లేట్‌లు, గ్లాసులను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి విజయమ్మ, మనవడు ప్రియాన్ష్‌బాబు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి, రాజారామ్‌పేటపిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, పగిడిపత్తి శ్రీను, మంగ్రాజుపల్లి సర్పంచ్ నెల్లూరి అనురాధ, రాజారామ్‌పేట సర్పంచ్ కుండా ధనలక్ష్మీ, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, కనమర్లపూడి రాము, వట్టికూటి లక్ష్మయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## నులి పురుగుల నివారణ మందులు పంపిణీ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*




జాతీయ నులుపురుగుల దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, పర్ణశాల, నర్సపురం పీహెచ్సిల పరిధిలో ఉన్న పిల్లలకు నులుపురుగుల నివారణ మందులను వైద్యా ఆరోగ్యశాఖ సిబ్బంది పిల్లలకు మింగించారు. దుమ్ముగూడెం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో దుమ్ముగూడెంలోని జడ్పీహెచ్ఎస్ కేజీబీవీ స్కూల్లో నులుపురుగుల నివారణ మందులను(ఆల్బెండర్జోళ్) మింగించారు. పర్ణశాల వైద్యాధికారి డాక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో మందుల పంపిణీ చేశారు.

## అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండల పరిధిలోని పైడిగూడెం గ్రామానికి చెందిన గడ్డం జోగయ్య అనే రైతుకు చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు గురువారం అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. జోగయ్య కుటుంబ సభ్యులు పోలం పనులకు అని వేళ్లగా పూరింట్లో ఒక్కసారిగా మంటలు చేలరేగి ఇల్లు దగ్ధం అయ్యింది. కరెంట్ షాక్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు భవిస్తున్నారు. అగ్ని ప్రమాద విషయమై భద్రాచలం అగ్ని మాపక కేంద్రానికి స్థానికులు సమాచారం ఇవ్వడంతో అగ్ని మాపక శకటం వచ్చి మంటలను అదుపు చేసింది. దీంతో చుట్టుపక్కలకు మంటలు వ్యాప్తి చెందకుండా అదుపుచేశారు. ఈ అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్న వస్తువులు, దుస్తులు, వంట సామాగ్రి, ధాన్యం కాలి బూడిద అయ్యాయి.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు 30 మంది ఎంపిక

*ప్రభాతవార్త, ఆగస్టు 03, జనగామ :*

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జనగామ జిల్లా నుండి 30 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ది వెంకట నారాయణ గౌడ్, గంగిశెట్టి మనోజ్ కుమార్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం అథ్లెటిక్స్ ఎంపికలు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగగా ఈ ఎంపికలలో 14, 16, 18, 20, 20 సంవత్సరాల పైబడిన బాలబాలికలకు జావెలిన్ త్రో, 100 మీటర్ల , 400 మీటర్ల పరుగు పోటీలలో ఎంపికలు జరిగాయి. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పోటీలకు ఎంపికైన వారు ఈనెల 7వ తేదీన హన్మకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విజయం సాధించిన వారికి మంచి బహుమతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ఆవుల అశోక్, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి హన్మంతరావు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు శ్రీనివాస్, రంజిత్, రవీంద్ర ప్రసాద్, అశోక్, శ్రీదేవి, సురేష్, వినోద్, విజయభాస్కర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో ఇరువురికి స్థానం

*జూలూరుపాడు, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో జూలూరుపాడు మండలానికి చెందిన ఇద్దరికి స్థానం దక్కింది. జూలూరుపాడుకు చెందిన మహంకాళి గోపాలకృష్ణ ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, కాకర్ల గ్రామానికి చెందిన వందనపు సత్యనారాయణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. వీరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సున్నం రాజయ్య లేని లోటు తీర్చలేనిది

*జూలూరుపాడు, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



భద్రాచలం మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య లేని లోటు పార్టీకి తీవ్ర నష్టం అని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాసాని ఐలయ్య, జల్లిక రాధాకృష్ణ, యాసా నరేష్, గార్లపాటి వెంకటి, గడిదేశి కనకరత్నం, లకావత్ శ్రీను, వల్లమల్ల చందర్ రావు, పద్దం సుగుణ, తాటి పద్మ, గోవింద్, మధులు ఉన్నారు.

## ఇద్దరు నకిలీ విలేఖరులపై కేసు నమోదు

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం వన్టౌన్ పరిధిలో తాము విలేఖరులు అంటూ చెలామణి అవుతున్న ఇద్దరు నకిలీలను సీఐ కరుణాకర్ అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... బుధవారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు దాసరి సాంబయ్య, నర్సింగోజు విష్ణువర్ధన్లు దుకాణం దగ్గరికి వచ్చి రూ.40 వస్తువులకు రూ.20 ఇచ్చి తినే వస్తువులు తీసుకున్నారు. మిగతా 20 ఇవ్వాలని మధురబస్తీకి చెందిన ప్రైవేట్ వర్కర్ నమని కృష్ణ ప్రసాద్ అడుగగా బెదిరింపులకు గురి చేశారు. బస్టాండ్లో సిగరెట్లు అమ్ముతున్నారని, నెలకు రూ.2500 ఇవ్వాలని బెదిరించారు. కొత్తగూడెం బస్టాండ్లో ఇదనదరు వ్యక్తులు మీడియా పేరు చెప్పుకుంటూ తాము విలేఖరులు అని బస్టాండ్లో వ్యాపారులను, అక్కడ పనిచేసే వర్కర్లను బెదిరించడమే కాకుండా తమకు నెలకు రూ.2500 మామూలు ఇవ్వాలంటూ బ్లాక్మెయిల్ చేసిన ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేశాడు. వీరిపై సెక్షన్ 384 కింద కేసు నమోదు చేసినట్లు సీఐ కరుణాకర్ చెప్పారు.

## లక్కీడ్రా ద్వారా మద్యం షాపుల కేటాయింపు

*కొత్తగూడెం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



2023-25 సంవత్సరానికి గాను నూతన మద్యం పాలసీ ప్రకారం రిజర్వేషన్లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. గురువారం ఐడీవోసీలోని తన ఛాంబర్లో ఎక్సైజ్, అధికారులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, సంక్షేమ అధికారుల త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో లక్కీడ్రా నఇర్వహించారు. మొత్తం 88 మదనయం దుకాణాలకు గాను ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు కేటాయించిన 44 మదనయం దుకాణాలు పోను మిగిలిన 44 మద్యం దుకాణాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 13 మద్యం దుకాణాలను రిజర్వేషన్లను లక్కీ డ్రా ద్వారా ఖరారు చేసినట్లు చెప్పారు. గౌడ కులానికి 6, ఎస్సీలకు 7 మద్యం దుకాణాలు డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఆబ్కారీశాఖ నుంచి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్రెడ్డి, జిల్లా అధికారి జానయ్య, జిల్లా ఎస్సీ అబివృద్ధి అధికారి అనసూయ, గిరిజన సంక్షేమశాఖ డీడీ మణెమ్మ, ఇందిర, కరంచంద్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## సున్నం రాజయ్యకు ఘన నివాళి

*భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త:*



సున్నం రాజయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని రాజయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మాజీ ఎమ్మెల్యే అమర జీవి కామ్రేడ్ సున్నం రాజయ్య తృతీయ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన చందర్రావు భవన్ నందు జరిగింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నీతి, నిజాయితీ, నిబద్ధత, నిర్మాణ దక్షిత గల ఆదర్శనీయుడు రాజయ్య అని అన్నారు. సున్నం రాజయ్య 3 పర్యాయాలు భద్రాచలం నియోజకవరగనం ఎమ్మెల్యే పనిచేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిడారంభరంగా జీవించారని అన్నారు. రాజయ్యపై మావోయిస్టులు అనేక సందర్భాలలో బెదిరింపులకు పాల్పడి, తన కళ్ళ ముందే పార్టీ నాయకులు బండారు చందర్రావు, భత్తుల భీష్మారావులను చంపి, నీకు అదే గతి పడుతుందని హెచ్చరించినా ఎర్రజెండా దించకుండా ముందుకు సాగిన మహానేత అని అన్నారు. పోలవరం ముంపు నుండి భద్రాచలం రక్షణకు ఉద్యమించడమే రాజయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. రాజయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు, వర్గపోరాటాలకు పదను పెట్టి నిరంతరం ఉద్యమించడమే మన కర్తవ్యం అని అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లోని సున్నం రాజయ్య స్మారక స్థూపం వద్ద మచ్చ వెంకటేశ్వర్లు పూలమాల వేసి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీట జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, సున్నం గంగా, పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్బాబు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, బి.కుసుమ, జీవనజ్యోతి, యు.జ్యోతి, చేగొండి శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, ఏ.రత్నం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాల స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*



భద్రాచలం కళ్యాణ మండపం రోడ్డులో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధిలో అధిక శ్రావణ మాస ఉత్సవాలు సందర్భంగా బుధవారం మూలమూర్తికి అత్యంత వైభవంగా పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి పారాయణం చేశారు. పాలు, వెన్న, తేనే, అటుకులు నైవేద్యంగా సమర్పించారు. సెప్టెంబర్ 6, 7 తేదీల్లో శ్రీ కృష్ణుని జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.

## భద్రాచలంలో సర్వమత శాంతి ర్యాలీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

మణిపూర్లో జరుగుతున్న హింసకాండను నివారించాలని భారతదేశంలో శాంతి నెలకొల్పాలని కోరుతూ భద్రాచల పట్టణ ప్రముఖులు స్వచ్ఛంద సేవా నిర్వాహకులు మత పెద్దలు ఐక్యంగా పట్టణంలో శాంతి ర్యాలని నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీకి బ్లడ్ డోనర్స్ ఆర్గనైజర్ జిందా ఎస్కే.అజీమ్, గడ్డం స్వామి, సరేళ్ళ నరేష్, సునీల్, వెంకటరెడ్డి, మున్నాఫ్తో పాటు వివిధ చర్చిల పాస్టర్లు పాల్గొని భారతదేశంలో శాంతిని కాపాడాలని నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో అనేక ప్రాంతాలలో మతం పేరుతో విద్వాసాలు జరుగుతున్నాయని, ఇది మన లౌకిక దేశానికి ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో మతసామరస్యాన్ని శాంతిని నెలకొల్పాలిన బాధ్యత పాలకులపై ఉందని గుర్తు చేశారు. మణిపూర్లో హింసను నివారించి శాంతిని నెలకొల్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, మత పెద్దలు, స్వచ్ఛంద సేవ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొని పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.

## అశ్వారావుపేటకు డిగ్రీ కళాశాల మంజూరు



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:*
నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరి చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్ళిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మిగతా ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలో గల పలు సమస్యలపై ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళారు. కాగా కళాశాల మంజూరికి సంబంధించిన జీవోను కెసిఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే మెచ్చా అందుకున్నారు.

## తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న ఎంపిపి



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
పట్టణ సమీప పేరాయిగూడెంలోని ఫైర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జరిగిన తల్లిపాల వారోత్సవాలలో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. ఈ క్రమంలో కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిపి వారిని ఆశీర్వదించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందజేస్తుందని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నార్లపాటి సుమతి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు కెసిఆర్



*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:*
రైతు బాందవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం స్థానిక రైతువేదిక వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు రూ.1,900ల కోట్ల రూపాయలు రుణమాఫీని అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని అన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్న ఎకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, రైతు సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, టౌన్ అద్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరపు వెంకన్న, యుఎస్ ప్రకాషరావు, బిర్రం వెంకటేశ్వరావు, వెంకట నర్సింహం తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు వాగులో గల్లంతైన మృతదేహం లభ్యం

*ముదిగొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త :*
మండలంలోని గంధసిరి గ్రామానికి చెందిన చెమట కొండలరావు (42) గత 2రోజుల క్రితం ప్రమాదవశాత్తు మున్నేరు వాగులో పడి గల్లంటైన విషయం విధితమే. గల్లంతైన మృతదేహాం గురువారం పెద్దమండవ సమీపంలోని మున్నేరులో లభ్యం కాగా మృతుని భార్య చెమట జానీకి తన భర్త వ్యవసాయ సనులకు వెళ్ళి మోటర్ ఫుట్‌బాల్ సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు మున్నేరు నదిలో పడి మృతి చెందాడని ఈ ఘటనపై విచారించి తగు న్యాయం చేయగలరని ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ముదిగొండ ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తహాశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శివయ్య



*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*
కామేపల్లి మండల నూతన తహాశీల్దార్‌గా నియమితులైన తోక శివయ్య గురువారం బాధ్యతలను స్వీకరించారు. బదిలీలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఖమ్మంకు అటాచ్ చేశారు. అక్కడ నుంచి కామేపల్లి నూతన తహాశీల్దార్‌గా శివయ్యను నియమించారు. దీంతో స్థానిక కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు, రైతులకు, విద్యార్థులతో పాటు అందరికి అందుబాటులో ఉండి రెవిన్యూ పరంగా మెరుగైన సేవలను అందించడం జరుగుతుందన్నారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కాగా నూతన తహాశీల్దార్‌కి కార్యాలయపు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన తహాశీల్దార్ కోట రవికుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు బదిలీ కావడం జరిగింది.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కామేపల్లి పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో, జూనియర్ కళాశాల, ప్రైవేట్ విద్యా సంస్థలలో ఉన్న పిల్లలకు నులిపురుగుల నివారణ కొరకు గురువారం మాత్రలను పంపిణీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ అజ్మీరా అర్జునా, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, డాక్టర్ నెల్లూరి చందన ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ 400ఎంజి మాత్రలను పిల్లలకు గురువారం వేశారు. మండలంలో 55పాఠశాలలు, 83అంగన్వాడీ కేంద్రాలు, 6ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మొత్తం 5,525మందికి మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సుధారాణి, హెచ్ఇవో బి.దూప్‌సింగ్, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య, పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ఇన్‌చార్జి ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, అజ్మీరా రాజునాయక్, విద్యార్థులు, ఉపాధ్యాయులు రమణ, జి.సుధాకర్, కృష్ణానాయక్, ఎఎన్ఎం ఉషా, వైద్యసిబ్బంది,( పాల్గొన్నారు.

## విద్యుత్ వెలుగుల్లో కామేపల్లి

*కామేపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:*
కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గోపాలపురం, పెద్దలచ్చతండా, కొర్రతండా, కామేపల్లి గ్రామాలు విద్యుత్ వెలుగుల్లో విరజిల్లుతున్నాయి. వర్షాకాలం దృష్ట్యా రాత్రి వేళల్లో అంధకారాన్ని తొలగించి విద్యుత్ వెలుగులు ప్రజలకు అందించాలనే దృఢ సంకల్పంతో ఇన్‌చార్జి సర్పంచ్ అజ్మీర అర్జునా, ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ 100శాతం వీధి లైట్లు ఏర్పాటు చేశారు. పంచాయితీలోనిఅన్ని గ్రామాలలో విద్యుత్ వెలుగులను అందించడం పట్ల గ్రామస్తులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు వారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.






## పార్టీ విజయానికి కీలకం బూత్‌స్థాయి ఏజెంట్‌లే -డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ



*మధిర, ఆగస్టు3 ప్రభాతవార్త*
రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయానికి తొలిమెట్టుగా బూత్‌స్థాయి ఏజెంట్‌లు కీలకపాత్రపోషించాల్సి ఉందని జిల్లా కాంగ్రెస్‌కమిటి అధ్యక్షుడు పువ్వాళ్లదుర్గాప్రసాద్ అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్‌రోలర్స్ ఇంఛార్జ్ వడ్డేనారాయణ తో కలిసి బూత్‌స్థాయి ఏజెంట్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి బూత్ ఎన్‌రోలర్ గ్రామంలో వికలాంగులు, వృద్దులు, పోస్టల్ బ్యాలెట్‌ల వివరాలను తయారుచేసి కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను, మ్యానిఫెస్టోను వివరించి ఓటింగ్‌లో వారి ఓట్లు కాంగ్రెస్‌పార్టీ పక్షాన పడేలా కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈమూడు నెలలు ప్రతిఒక్కరు పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల కాంగ్రెస్‌కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావావేణు, పట్టణ అధ్యక్షుడు మిర్యాలరమణ, నాయకులు గాలిదుర్గారావు, పారుపల్లివిజయ్‌కుమార్, బండారునర్సింహారావు, తూమాటినవీన్‌రెడ్డి, శీలంప్రతాప్‌రెడ్డి, అద్దంకిరవి, దారాబాలరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రుణమాఫితో రైతులకు అండగా ప్రభుత్వం



*మధిర, ఆగస్టు3 ప్రభాతవార్త*
రాష్ట్రంలోని రైతాంగానికి సంక్షేమఫలాలను అందిస్తూ వారికోసం తొమ్మిదేళ్లుగా కృషిచేస్తున్న సిఎం కెసిఆర్ రైతు పక్షపాతిగా జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అభివర్ణించారు. రైతులకు రుణమాఫీని చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో గురువారం మధిరలో పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడం, రైతును రాజుగా నిలిపేందుకు ప్రత్యేకంగా రైతుబంధు, రైతుబీమాలను అమలుచేసి వారికి అండగా నిలిచారన్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం మద్దతుధరకు కొనుగోలు చేయడం తద్వారా రైతులకు దళారులనుండి కాపాడిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. గత ప్రభుత్వాల పాలనలో రైతుకు జరిగిన మేలు, ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరుగుతున్న తోడ్పాటును ప్రజలు, రైతులు బేరీజువేసుకోవాలని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు మరోమారు ప్రజలు, రైతులు అండగా నిలవాలని కోరారు.

## జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంగా మాత్రలు పంపిణీ

*ఎర్రుపాలెం, ప్రభాతవార్త :*
మండలవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో మొత్తం 7073 మంది విద్యార్థులకు గాను గురువారం 6652 మందికి మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని మిగిలిపోయిన వారికి ఈ నెల 10వ తేది చేయడం జరుగుతుందని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వీరబాబు తెలిపారు. ఎం.పి.పి దేవరకొండ శిరీష, జడ్.పి.టి.సి శీలం కవిత మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పుష్పలత, శశి పూర్ణ, ఎసిడిపిఓ కృష్ణశ్రీ, సిహెచ్ఓ కాంతమ్మ, హెచ్ఇఓ సదాశివరావు, పిహెచ్ఎన్ రాణి, వివిధ గ్రామాల సర్పంచ్, ఎమ్‌పిటీసిలు, ఉపాధ్యాయులు, అంగన్వడీ సిబ్బంది. పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




# డిసెంబర్ నాటికల్లా నాలుగు కొత్త ప్రాజెక్టులు ప్రారంభం

- వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్త ప్రాజెక్టుల నుంచి 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి
- సీఎండీ శ్రీధర్ సమీక్ష




*కొత్తగూడెం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ కొత్తగా చేపట్టనున్న నాలుగు ఓపెన్ కాస్టు గనులను డిసెంబర్ నాటికల్లా ప్రారంభించాలని, వచ్చే ఏడాది ఈ ప్రాజెక్టుల నుంచి నిర్దేశిత 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని సీఎండీ శ్రీధర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ సింగరేని భవన్‌లో గురువారం ఆయన సింగరేణి సంస్థ చేపట్టనున్న కొత్త గనులపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరలో ప్రారంభించాల్సి ఉన్న నైనీ బొగ్గగని, గోలేటి ఓసీ ఏరియాలకు సంబంధించిన అన్ని అంశాలపై ఆయన సమీక్షించారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌కు అన్ని అనుమతులు లభించిన నేపద్యంలో అక్కడ నిర్మించాల్సిన సీహెచ్‌పీ, ప్రధాన రైతు మార్గం నుంచి సీహెచ్‌పీ వరకు నిర్మించాల్సి ఉన్న రైల్వేస్లైడింగ్, ఈ ఏడాది చివరి నుంచి ఉత్పత్తి అవుతున్న బొగ్గును రైల్వే సైడింగ్ వరకు రవాణా జరపడానికి సంబంధించిన కాంట్రాక్టు పని తదితర అంశాలపై చర్చించారు. త్వరలోనే తాను, డైరెక్టర్లు ఒడిశా అధికారులను కలిసి ఇంకా మిగిలి ఉన్న ఆర్‌అండ్‌ఆర్ సమస్య, చెట్ల తొలగింపు అంశాలపై చర్చిస్తామని వివరించారు. ఈ పనులన్నీ డిసెంబర్‌లోగా పూర్తవుతాయని, జనవరి నుంచి ఉత్పత్తి ప్రారంభించాలని, వచ్చే ఏడాది పూర్తిస్థాయిలో గనికి నిర్దేశించిన 100 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కొత్తగూడెంలో ప్రారంభించనున్న వీకే కోల్ మైన్, ఇల్లెందు ఏరియాలో ప్రారంభించాల్సి ఉన్న రొంపేడు ఓసీ గనులకు సంబంధించి ఇంకా రావాల్సి ఉన్న అటవీ అనుమతులను అక్టోబర్ నాటికల్లా సాధించాల్సి ఉంటుందని, ఈ గనుల్లో కూడా డిసెంబర్ నుంచి ఉత్పత్తి ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బలరాం, ఎన్‌వీకే శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్‌రెడినడ, అడ్వైజర్ మైనింగ్ డీఎన్ ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, ఈడీ జే.ఆల్విన్, ఎం.సురేష్, జీఎంలు జక్కం రమేష్, సాయిబాబులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ ప్రకటనతో కేసీఆర్‌కు ధన్యవాదాలు

- సొసైటీ కార్యాలయంలో సంబురాలు

*పాల్వంచ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటనతో ధన్యవాదాలు తెలుపుతూ పాల్వంచ సొసైటీ పాలకవర్గం సభ్యులు కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం సొసైటీ కార్యాలయంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్, సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావుతో పాటు పాలకవర్గం సభ్యులు, సిబ్బంది కేక్‌ను కట్ చేశారు. స్వీట్లు పంచారు. రైతు పక్షపాతి కేసీఆర్ అని అన్నారు. రైతుల రుణమాఫీ అద్భుత పథకం అన్నారు. రైతుబంధు, రైతుబీమా, వరి ధాన్యం కొనుగోలు, సబ్సిడీపై విత్తనాలు, ఉచిత కరెంట్, రైతు వేదికలు లాంటి పథకాలతో రైతుల కుటుంబాల్లో ఆనందాలు నింపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ, సురేందర్‌రెడ్డి, లక్ష్మీ, శోభారాణి పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన నాయకులు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



జిల్లా అదనపు కలెక్టర్ పర్సా రాంబాబును షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి ఎస్‌సీహెచ్‌పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్, శంకర్, రాంమూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన చైర్‌పర్సన్

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



జాతియ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 6,35 వార్డుల్లో అంగన్‌వాడీ సెంటర్ కూలీలైన్ జెడ్పీహెచ్‌ఎస్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌ఫర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొని చిన్నారులకు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రుక్మాంగదర్ బండారి, ప్రసాద్‌బాబు, డాక్టర్ నేహా అమ్రిన్, హెచ్ఎం రమాదేవి, సీహెచ్‌వో లక్ష్మీ, ఆర్‌హెచ్‌ఎస్ నిర్మల, ఏఎన్‌ఎం సమ్మక్క, ఆశా, సుశీల, టీచర్ రాధిక, నాగమణి పాల్గొన్నారు.

## రైతు పాలిట ఆపద్బాంధవుడు కేసీఆర్

- జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ర్యాలీ
- సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ రైతుల పాలిట ఆపద్బాంధవుడని కొనియాడుతూ బీఆర్‌ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. రైతురుణాలు రూ.19 వేల కోట్లను మాఫీ చేస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించడంతో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జై కేసీఆర్ జైజై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీలు బదావత్ శాంతి, భూక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలి

*కొత్తగూడెం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పోరేట్ ప్రకాశం స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకునేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసే విషయంపై జీఎం పర్సనల్ వెల్ఫేర్ బసవయ్య సెక్యూరిటీ, సివిల్, ఈఅండ్ఎం, ట్రాన్స్‌పోర్టు, ఫైనాన్స్, మెడికల్ డిపార్ట్‌మెంట్ల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, డీజీఎం పర్సనల్ ఆర్‌సీ ధన్వాల్ శ్రీనివాస్, డీజీఎం రాజీవ్‌కుమార్, పర్సనల్ మేనేజర్‌లు ముకుంద సత్యనారాయణ, వైవీఎల్ వరప్రసాద్, డీవైఎస్‌ఈ రవికుమార్, డీవైసీఎంవో సునీల, ఎస్‌వోటు జీఎం సెక్యూరిటీ వేణుమాధవ్, డీవైపీఎంలు సుశీల్‌కుమార్, శివకుమార్‌లు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలోల పీవీకే 5 ఉద్యోగులు

*కొత్తగూడెం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*



పీవీకే 5 గని కారఇ్మకుల చేత ఏర్పాటు చేసిన సోషల్ వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.లక్ష విలువ చేసే ఆర్‌వో ప్లాంట్‌ని స్కూల్ పిల్లలకు పరిశుభ్రమైన మంచినీటిని అందజేయాలని దృఢ సంకల్పంతో రుద్రంపూర్ హైస్కూల్‌లో అందజేశారు. హెచ్ఎం ఆధ్వర్యంలో జీఎంను సన్మానించారు. గరీబ్‌పేటలో స్కూల్ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఏజెంట్ రవీందర్, యూనియన్ టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, చిలక రాజయ్య, హుమాయున్, విజయగిరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన బీజేపీ బృందం

*కొత్తగూడెం, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ప్రియాంక ఆలా ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు. సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వాగుపై నాగారం వద్ద నిర్మించిన రూ.13 వ్యయంతో చేపట్టిన చెక్‌డ్యాం మొన్న వచ్చిన వర్షానికి కొట్టుకుపోయిందని, ఇది కాంట్రాక్టు నాసిరకంగా నిర్మాణం చేయడం వల్లనే జరిగిందని, వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కేటీపీఎస్ నుంచి వచ్చే సీఎస్‌ఆర్ పాలసీ కింద కర్మాగారాల చుట్టు ఇబ్బంది పడే కాలనీలలో రోడ్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనేరు నాగేశ్వరరావు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, రవీందర్, రాయుడు, నాగేశ్వరరావు, హరిహరన్, రమేష్, కిరణ్‌లు పాల్గొన్నారు.

## వార్డుల్లో నులిపురుగుల నివారణ మందు పంపిణీ

*కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:*

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా 5వవారునడ ప్యూన్‌బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. కౌన్సిలర్ తలుగు అనీల్ పాల్గొని చిన్నారులకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీదేవి, మనోహరి, సరస్వతి, మందా శ్రీదేవి, భాగ్యలక్ష్మీ, ఆయాలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎడవల్లి

**పాల్వంచ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రియాంక ఆలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల వదలకు కొట్టుకుపోయిన కిన్నెరసాని నాగారం చెక్‌డానయం పున: నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందించారు. నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలని విన్నవించారు. డ్యాం నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, ఓబీసీ అధ్యక్షుడు చారీ, అశ్వారావుపేట ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్ తదితరులు పాల్గొన్నారు.






## వారం రోజులుగా సత్యంపేటలో తాగునీటి కష్టాలు

### -సమస్యను ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లిన జడ్పీటీసీ

**ములకలపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మాధారం పంచాయతీ సత్యంపేటలో గత వారం రోజులుగా తాగునీరు అందక ప్రజలు, మహిళలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. గురువారం అటువైపు వెళుతున్న జడ్పీటీసీ సున్నం నాగమణికి మహిళలు పంచాయతీ ట్యాంకర్ వద్ద మంచినీటి కోసం గుమికూడి ఉండటం కనిపించడంతో అక్కడకు వెళ్లి మహిళలను అడగ్గా వారం రోజులుగా మంచినీరు అందక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆమెకు తెలిపారు. దీంతో జడ్పీటీసీ, టీపీసీసీ మెంబర్ నాగమణి ఎంపీడీవోతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించి తక్షణం పరిష్కరించాలని సూచించారు. ఈ సమస్యకు సానుకూలంగా ఎంపీడీవో స్పందించి త్వరలోనే మంచినీటి ఇబ్బంది లేకుండా పరిష్కరించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. దీంతో మహిళలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నేతల పాలాభిషేకం

**ములకలపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రూ.లక్షలోపు రుణమాఫీ చేయడం పట్ల బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో రైతులతో కలిసి బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రైతుసంక్షేమం కోసం అవిశ్రాంత కృషిచేస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని, కేసీఆర్ మాట ఇస్తే అది ఖచ్చితంగా అమలుచేస్తారని, నెరవేరుస్తారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన మాటప్రకారం రైతులకు రూ.లక్షలోపు రుణాలు మాఫీ చేయడంతో రైతు కుటుంబాల్లో వెలుగులు నిండాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, పలువురు రైతులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఉమెన్‌రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షురాలిగా పద్మ

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:**
ఉమెన్‌రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షు రాలిగా సర్పంచి పద్మ ఎన్నికయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షురాలిగా ఆలెం రమ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవీలత నియామక పత్రాన్ని అందించారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సింగంపల్లి అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షుడు రోహన్‌శర్మలు హాజరయ్యారు.

## త్రివేణిలో హౌస్ ఇన్‌స్టిచ్యూర్ సెర్‌మెనీ

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:**




మండలంలోని త్రివేణి పాఠశాలలో హౌస్ ఇన్‌వెస్చిచ్యూర్ సెర్‌మెనీ నిర్వహించారు. ప్రజాస్వామ్య బద్ధంగా త్రివేణి విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి గెలుపొందిన వారికి డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ చేతుల మీదుగా డెలిగేషన్ జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాలన వైవీ సురేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కూరా శ్రీధర్, దారా రమేష్

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ప్రియాంక ఆలాను లయన్స్ క్లబ్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరా శ్రీధర్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్, దారా ఫంక్షన్ హాల్ అధినేత దారా రమేష్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతుబాంధవుడు సీఎం కేసీఆర్: కొత్వాల

**పాల్వంచ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:**



నిత్యం రైతుల బాగోగులు కోరే, రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫి ప్రకటించడాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, రైతులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా స్వగృహంలో కేసీఆర్, వనమాల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. బాణసంచా పేల్చారు. కేసీఆర్, కేటీఆర్, వనమాల నాయకత్వం వర్ధిల్లాలి, జై బీఆర్‌ఎస్... జైజై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, ఎంపీపీ మడి సరస్వతి, మహిపతి రామలింగం, మల్లెల శ్రీరాంమూర్తి, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, కనగాల నారాయణరావు, కొత్వాల సత్యనారాయణ, కాల్వ ప్రకాష్‌రావు, వైవీ రమణమూర్తి నాయుడు, బేతంశెట్టి విజయ్, కొత్తపల్లి సోమయ్య, బండి చిన వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమం పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలి

**చంద్రుగొండ, ఆగస్టు 3 - ప్రభాతవార్త:**



తొలిమెట్టు కార్యక్రమం పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్ అన్నారు. స్థానిక చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి తొలిమెట్టు తెలుగు భాషా సామర్థ్యంపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు దానిని తరగతి గదిలో సక్రమంగా అమలు చేయాలని, శిక్షణలో ఇచ్చిన మాడ్యూల్స్ వర్క్ బుక్స్, పాఠ్య పుస్తకాలను సమన్వయం చేసుకుంటూ బోధన చేయాలన్నారు. ఎంఈవో సత్యనారాయణ, తొలిమెట్టు మండల నోడల్ అధికారి సంజీవరావు, హెచ్‌ఎం ఆనంద్ కుమార్, ఆర్‌పీలు దేవరాయ్, నరసింహారావు, ఉపాధ్యాయులు, పీఆర్‌పీఎస్ పరమేశ్వరరావు, సేవ పాల్గొన్నారు.

## పిల్లలకు నులిపురుగుల మందు పంపిణీ

**చుంచుపల్లి, ఆగస్టు 3 - ప్రభాతవార్త:**



మండలంలోని బాబూక్యాంప్ ఉన్నత పాఠశాలలో చిన్న పిల్లలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఎంపీపీ బదావత్ శాంతి పాల్గొని పిల్లలకు మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉప సర్పంచ్ శ్రీను, నర్సులు, టీచర్లు పాల్గొన్నారు.

## మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం

**సుజాతనగర్, ఆగస్టు 3 - ప్రభాతవార్త:**
మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని జనసేన ఇంచార్జి వేముల కార్తీక్ అన్నారు. మండలంలోని కొత్త అంజనాపురం, బేతంపూడి, మేడిపల్లి, జామ్లాతండా, రూప్లాతండా ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. రాబోయే రోజుల్లో ఏ కష్టం వచ్చినా జనసేన అండగా ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో జనసేనను గెలిపించాలని కోరారు. శాంతకుమారి, నవీన్ నాయక్, దుర్గ, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వఏరియా ఆస్పత్రిలో ఈఎన్‌టీ సేవలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3 ః**

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మెరుగైన ఈఎన్‌టీ సేవలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఆస్పత్రిలో తొలిసారి ట్రాన్సీలెక్టమీ ఆపరేషన్ నిర్వహించారు. మణుగూరుకు చెందిన దేవిక అనే బాలికకు ట్రాన్సీలెటీస్(గదవబిల్లలు)తో ఆస్పత్రిలో అడ్మిట్ కావడంతో ట్రాన్సీలెక్టమీ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌టీ డాక్టర్ నరేష్, డాక్టర్ రాంప్రసాద్, స్టాఫ్‌నర్సు సరిత, స్వాతి, లాల్‌ఖాన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు కేసీఆర్

**-కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని రైతుల పాలిట రైతుబంధావుడు కేసీఆర్ అని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనియాడారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం కేసీఆర్ చిత్రపటానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కనితి రాముడు, ఎండి.జానీపాషా, సర్పంచ్‌లు ఇర్ప చంటి, సోడే జ్యోతి, కారం జయ, ఎల్లం భీమరాజు, జెట్టి రామకృష్ణ, తెల్ల శేఖర్, దామెర్ల శ్రీనివాసరావు, మోతుక్కూరి శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి జీఎం(పర్సనల్) హనుమంతరావుకు సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3 ః**

సింగరేణి జీఎం(పర్సనల్), ఐఆర్‌అండ్‌పీఎం బి.హనుమంతరావును మణుగూరు ఏరియా అధికారులు గురువారం ఘనంగా సన్మానించారు. ఆయన బాధ్యతలు చేపట్టి తొలిసారిగా మణుగూరు ఏరియా పర్యటనకు రావడంతో ఏరియా అధికారులు స్థానిక జీఎం కార్యాల యంలో ఏరియా జీఎం దుర్గం రాంచందర్ ఆధ్వర్యంలో సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత జీఎం(పర్సనల్) హనుమంతరావు మణుగూరు ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏరియాలో ఉద్యోగుల హాజరుశాతం పెంచాలని, గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, ఏజీఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, డి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అసెంబ్లీ సీటు గెలిచి అమరజీవి సున్నం రాజయ్యకు అంకితమివ్వాలి

**-3వ వర్ధంతి సభలో సిపిఎం నాయకులు**



**చర్ల ప్రభాతవార్త:**

వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నీయోజకవర్గంలో సిపిఎం పార్టీ గెలిపించి సున్నం రాజయ్యకి అంకితమివ్వాలని పార్టీ పునః వైభవం సాధించడమే మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్యకి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం నాయకులు అన్నారు. విస్మృతమైన ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారానే రాజయ్యకి ఘనమైన నివాళి అని పార్టీ మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు తెలియజేశారు. మండల కేంద్రంఓలని పార్టీ కార్యాలయంలో రాజయ్య 3వ వర్ధంతి సబ బందెల చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి రాష్ట్రంలోనే అసెంబ్లీ వేదికగా ఉద్యమం కొనసాగించిన ఘనత మార్క్సిస్టు బిడ్డగా సున్నం రాజకీయ చెందుతుందని హంగు హర్బాటం లేకుండా సామాన్య వ్యక్తిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రజా ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై విస్మృత ఉద్యమాలు నిర్వహించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసారని తెలిపారు. రాజయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని, ప్రజా పోరాటాలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సాంబశివరావు, తాళ్లూరి కృష్ణ, కొమరం కాంతారావు, మండల కమిటీ సభ్యులు పొడుపు గంటి సమ్మక్క, బాలాజీ, ఉడుగుల షారోను, వరదల వరలక్ష్మి, పలక సూరమ్మ, కాటం స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చినమాట ప్రకారం రైతులకు రుణమాఫీ

**- సీఎం కేసీఆర్‌ను కలిసిన ప్రభుత్వవిప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3 ః**

మునుపెన్నడూ లేనివిధంగా, దేశంలోని ఏరాష్ట్రంలో ఎక్కడా చేపట్టని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమం, అభ్యున్నతి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుకే కృషిచేస్తున్నారని, ఇచ్చినమాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం కార్యాచరణ రూపొందించడం పట్ల రాష్ట్రప్రభుత్వవిప్ రేగా కాంతారావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన గురువారం హైదరాబాద్ అసెంబ్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తుమ్మలచెరువు ఆయకట్టు తాత్కాలిక కమిటీ ఎన్నిక



**అశ్వాపురం, ఆగస్టు 03, ప్రభాతవార్త**

మండలంలో ప్రధాన సాగునీటివనరైన తుమ్మలచెరువు ఆయకట్టు తాత్కాలిక కమిటిని ఎన్నుకున్నారు. గురువారం మొండికుంటలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారకేంద్రం కార్యాలయంలో ఆయకట్టు రైతులు సమావేశమైనారు. చెరువులో 20అడుగుల నీరు వున్నందున, ప్రధాన మూడు కాలువల ద్వారా సాగునీరు విడుదలచేసి, నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకునేందుకు గ్రామానికి ఇద్దరు చొప్పున కమిటి వేయాలని తీర్మానించి 14మందితో తాత్కాలిక కమిటిని ఎన్నుకున్నారు. ఆయకట్టు అధ్యక్షులుగా తుక్కాని రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా మద్ది కృష్ణారెడ్డి, అక్కిన శ్రీనివాసరావు, బెల్లం వెంకటేశ్వరరావు, బెల్లి పురుషోత్తం, ఆసా శ్రీనివాసరావు, బద్దం వెంకటరెడ్డి, ముద్దం సైదిరెడ్డి, మర్రి మల్లారెడ్డి, పగడాల కరుణాకర్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, రాగం మల్లయ్య, పాటి మన్మథరెడ్డి, ముస్కు వీరారెడ్డిని కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ వేడుకలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి

**కొత్తగూడెం, ఆగస్టు 3 – ప్రభాతవార్త:**



77వ స్వాతంత్ర్య దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం వివిధ పాఠశాలల పీఈటీలతో పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చిన పీఈటీలతో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాసరావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎంలు సుశీల్‌కుమార్, శివకుమార్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు సున్నం రాజయ్య

**-మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య నివాళులు**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

ప్రజల అభివృద్ధే ధ్యేయంగా, ప్రజల కోసం పనిచేసిన ప్రజా నాయకుడు సున్నం రాజయ్య అని సిపిఎం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య అన్నారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య 3వ వర్ధంతి సభ దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలో ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా సున్నం రాజయ్య చిత్రపటానికి సిపిఎం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భద్రాచలం నియోజకవర్గంలో సున్నం రాజయ్య చేసిన అభివృద్ధి మరువలేనివని ఈ సందర్భంగా కారం పుల్లయ్య అన్నారు. నేటి తరానికి సున్నం రాజయ్య జీవితం ఆదర్శవంతమైందని ఆయన తెలిపారు.



పేద బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించారని, అభివృద్ధే లక్ష్యంగా 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నీతివంతమైన పాలన అందించిన మహానాయకుడు సున్నం రాజయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎలమంచి రవికుమార్, మర్మం చంద్రయ్య, కొర్స చీలకమ్మ, బొల్లు సూర్యచందర్‌రావు, ఎలమంచి శ్రీనుబాబు, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, కొమరం చంటి తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన నగర మేయర్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారు చేసిన జ్యూట్ బ్యాగులను నగర మేయర్ పునుకొల్లు నీరజ గురువారం ఆవిష్కరించారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీజర ఈ బ్యాగులను ఆవిష్కరించి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి ప్రత్యేకంగా జూట్ బ్యాగులను తయారు చేయడం అభినందనీయమేని మేయర్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి ఏటా జ్యూట్ బ్యాగులను తయారు చేసి ప్లాస్టిక్ నిషేధానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల చిన్నారులలో చిన్నప్పటినుండే ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా అవగాహన పెంచేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈసారి దాదాపు రూ.50వేల ఖర్చుతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి, ఈ బ్యాగులను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హరితహారం, సీడ్ బాల్స్ పంపిణీ, జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ నిరన్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు తల్లిదండ్రుల నుంచి, అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాణి, మహంతి, కార్పొరేటర్ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.






## మనోహరంగా రామయ్య కల్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ



వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన

**-దెబ్బతిన్న పంటలు, రోడ్ల పరిశీలన**



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను ఇటీవల వచ్చిన వరదల్లో దెబ్బతిన్న పంటలను కేంద్ర బృందం గురువారం పరిశీలించారు. వీరితోపాటు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్, జిల్లా ఉన్నతాధికారులు, మండల అధికారులు వారి వెంట ఉన్నారు. మండల కేంద్రంలోని పులితేరు, వాగు వద్ద ఇటీవల వరదల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి అనంతరం బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ శివారు నందు ఉన్న కొల్లు చెరువు ప్రాంతంలోని దెబ్బతిన్న రోడ్లను, పంట పొలాలను పరిశీలించారు. మండల పరిధిలోని బూర్గంపహాడ్, సంజీవరెడ్డి పాలెం, సోంపల్లి, నాగినేని ప్రోలు, సారపాక, మోతె, ఇరవెండి తదితర గ్రామాల పరిధిలో దెబ్బతిన్న పంట పొలాల అంచనా రిపోర్టును వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు, మండల ఏవో శంకర్, తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, పాల్వంచ సర్కిల్ సిఐ వినయ్‌కుమార్, ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎస్ఐ రాజ్‌కుమార్, బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం స్వప్న, నాగినేనిప్రోలు సర్పంచ్ భూక్య శ్రావణి, పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



## పోలింగ్ స్టేషన్ల మార్పుల గురించి విశ్లేషించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం నందు 112 ఖమ్మం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి అధ్యక్షతన గురువారం సాయంత్రం కమిషనర్ ఛాంబర్ నందు జరిగిన ఖమ్మం నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల పోలింగ్ స్టేషన్ మార్పులు చేర్పులు, లోకేషన్ చేంజెస్, లోకేషన్ పేరు మార్పులు, కొత్త లోకేషన్ల ఏర్పాటు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో 112 ఖమ్మం నియోజకవర్గ అన్ని రాజకీయ పార్టీ ముఖ్య నాయకులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన నగర మేయర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



స్థానిక 26వ డివిజన్ ఎస్పీ ఆఫీస్ రోడ్డు నందు జరుగుతున్న అభివృద్ధి పనులను సీసీ కాలువల నిర్మాణ పనులను నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత లోపించకుండా నిర్మాణాలు చేపట్టాలని, మురుగు నీరు ఆగకుండా లెవెల్స్ను చూసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, సైట్ ఇంజనీర్‌కు సూచనలు చేశారు. వారితోపాటు సైట్ ఇంజనీర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, సంక్రాంతి ప్రసాదు, పళ్ళ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్‌కు విజ్ఞాపన పత్రం



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: సుడా పరిధిలోని రఘునాథపాలెం మండలంలోని చిమ్మాపూడి గ్రామంలో గత 10 సంవత్సరాల నుండి నిర్విహిస్తున్న ఇటికాల విశ్వనాథ చారీ వజ్రమ్మల గ్రంథాలయ కమిటీ వారు సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌ని కలిసి, విజ్ఞాపన పత్రం అందజేశారు. అందులో తాము గ్రామస్థుల సహకారంతో తమ గ్రామంలో గ్రంథాలయము నడిపిస్తున్నామని, పక్కా భవనాన్ని ఇటికాల భాస్కర్ వారి తల్లిదండ్రుల పేరు మీద నిర్మించి ఇచ్చారని తెలిపారు. ఈ లైబ్రరీ ద్వారా రక్తదానం, కుట్టు మిషన్ ట్రైనింగ్ లాంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు అవసరం అయిన పోటీ పరీక్షల పుస్తకాలు, రైతులకు అవసరం అయిన పుస్తకాలు, వార్త పత్రికలు నిత్యం గ్రామస్థులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. సుడా తరపున తమవంతు సహాయం అందించాలని వారు సుడా చైర్మన్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మన్ కొటేరు వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు గాదె వెంకటరెడ్డి, లైబ్రరీ సహాయకుడు యాకుబ్ మియా తదితరులు పాల్గొన్నారు.

## మాది రైతు ప్రభుత్వం

**-19వేల రోట్ల రుణమాఫీ ఘనత కేసీఆర్‌కే సాధ్యం**

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోయం రాజారావు**



చర్ల ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రైతులకు రూ.19వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని, మాది రైతు ప్రభుత్వం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోయం రాజారావు అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి బాలసాని లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసామన్నారు.

**-బిఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి**

రైతులకు రుణమాఫీ పునఃప్రారంభించాలని రైతు బాంధవుడు కేసీఆర్ నిర్ణయం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇంతటి గొప్ప నిర్ణయాన్ని తీసుకునన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రూ.19వేల కోట్ల రుణమాఫీతో 31 లక్షలమంది రైతులకు మేలు జరుగుతుంది అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయటం ద్వారా మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని మరోసారి నిరూపన అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ కొనరాజు కుమార్, రాజా రామాంజనేయులు, రైతుబంధు సమితి క్లస్టర్ తోటపల్లి మాధవరావు, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ఉపాధ్యక్షులు పోలిన లంకరాజు, అయినవోలు పవన్, బిసి సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వర్రప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కాపుల నాగరాజు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్ కుదునూరు సర్పంచ్, కుంజా కమల, మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్, ఆర్.కొత్తగూడెం మాజీ సర్పంచ్ తుర్రం రవి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి కాంతారావు, తడికల లాలయ్య, గోర్ల రాజబాబు, ఏనుటి జనార్దన్, బీర జయమ్మ, గోరింట్ల వెంకటేశ్వరరావు, తోటమల్ల రవి, కొంబత్తిని రాము, నిరంజన్, మేడబత్తిని గోవర్ధన్, తడికల బుల్లెబ్బాయి, అంబోజి సతీష్, తడికల చంద్రశేఖర్, వీరభద్రం, రావుల సతీష్, గంపల రమేష్, తోటమల్ల వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రైతు సంక్షేమమే ప్రభుత్వధ్యేయం

**-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

**-మణుగూరులో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**




*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3 :*
రైతు సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని, రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని రైతువేదిక వద్ద నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇచ్చినమాట నిలబెట్టుకున్న మహానాయకుడు సీఎం కేసీఆర్ అని, రైతు రుణమాఫీ పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు దొండేటి రామ్మోహన్‌రావు, ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావు, కనితి బాబూరావు, ఏఎంసీ డైరెక్టర్ సకిని బాబూరావు, ఆత్మ డైరెక్టర్ మేడ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కారం ముత్తయ్య, ఏనిక ప్రసాద్, రజిత, ఈశ్వరమ్మ, జంపేశ్వరి, సొసైటీ డైరెక్టర్లు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని విద్యాసంస్థల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంఈవో వీరస్వామి, సర్పంచ్ బచ్చల భారతి, డాక్టర్ శివకుమార్, డాక్టర్ అనీష, డాక్టర్ ఉమాదేవి, సీహెచ్‌వో వెంకటేశ్వరరావు, జానకీ, రాంప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3 :*



మణుగూరు పట్టణ బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. రైతులందరికీ రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా పెద్దఎత్తున బీఆర్ఎస్ నాయకులు, రైతులు తరలివచ్చి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, యాదగిరిగౌడ్, ఎడ్ల శ్రీను, అవుల నర్సింహారావు, బాబ్‌జానీ, వట్టం రాంబాబు, యూసఫ్ షరీఫ్, కృష్ణ, నూకారపు రమేష్, వేముల లక్ష్మయ్య, రమణ, రామకోటి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత బస్‌పాసుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3 :*
మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు దోసపాటి రంగారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా ఆర్టీసీ బస్‌పాసులను అందజేశారు. మరో వందమంది విద్యార్థులకు బస్‌పాసులను మణుగూరు గోల్డ్‌షాప్ అసోసియేషన్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం తేజావత్ స్వామి, ట్రస్ట్ నిర్వాహకులు దోసపాటి నాగేశ్వరరావు, ఆర్టీసీ సీఐ కనకదుర్గ, సీహెచ్ ఉపేందర్, పీవీరెడ్డి, హెచ్‌ఎం పటేల్ లక్ష్మీనారాయణ, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 5న లయన్స్‌క్లబ్ హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 3 :*
ఈ నెల 5న మణుగూరు పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎవిస్ హాస్పటల్స్ హైదరాబాద్ వారిచే హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేయనున్నట్లు క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు గురువారం తెలిపారు. ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన వెరికోస్ మెయిన్స్ చికిత్స అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ఈ హెల్త్‌క్యాంపులో బోదకాలు, లెగ్‌అల్సర్లు, కాళ్లలో తిమ్మిర్లు, నరాలవాపు, కాళ్ల నరాల్లో నల్లటి మచ్చలు, నరాల్లో పుండ్ల పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి కలర్‌డాప్లర్ ఉచితంగా చేయబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మణుగూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని, పూర్తివివరాలకు 9440533046 నంబరులో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన దోసపాటి

*అశ్వాపురం,ఆగస్టు03,ప్రభాతవార్త.*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్‌గా ఇటీవల నూతనంగా బాద్యతలు స్వీకరించిన రాంబాబును గురువారం ఆయన కార్యాలయంలో అశ్వాపురంకుచెందిన శ్రీ శివకామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. అదనపు కలెక్టర్‌ను కలసినవారిలో భారజల కర్మాగార ఉద్యోగి శ్రీనివాసరావు వున్నారు.

## ఆర్ధిక సహాయం అందజేత

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిరన కరకగూడెం మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీకి కార్యకర్త కొమరం కన్నయ్య కుటుంబాన్ని టీపీసీసీ సభ్యులు డా.చందా సంతోష్‌కుమార్ గురువారం పరామార్శించి మృతుడి దశదిన ఖర్మలకు 25 కేజీల బియ్యం,కొంత డబ్బును ఆర్ధిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమలో మండల యువజన అధ్యక్షుడు కునుసోత్ సాగర్,సయ్యద్ ఉమర్ ,మండల మహిళా అధ్యరాలు చందా వెంకటరత్తమ్మ,యర్రా సురేష్ చెన్నూరి రవేందర్,గోగు కిరణ్ తధితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేపట్టండి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఇటీవల కరిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తులను వేగవంతం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు టిడిపి పినపాక నియోజకవర్గ సభ్యులు చందా మధు విన్నవించుకున్నారు. కరకగూడెం మండలంలోని చిరుమళ్ల, కౌలూరు. రాయనపేట గ్రామాలలోని రోడ్లు, కల్వర్టులను గురవారం పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాలతోపాటు వరదనీటికి మునిగి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం పెదవాగు వదృతికి కోతకుగురి అయిన చిరుమళ్ల రహదారిని పరిశీలించి వెంటనే మరమత్తులు చేపట్టాలని కోరారు. రోడ్డు తెగిపోవటంతో సుమారు 8 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక ఇంచార్జ్‌మాధవిలత, సుబ్బారెడ్డి, కుచుపూడి బాబు, పసునూరి కృష్ణ, మేదరమెట్ల శ్రీనివాసరావు, ధర్మరాజుల శంకర్, పురిటి విజయలక్ష్మి, నాగేశ్వరావు పాల్గొన్నారు.

## విద్యార్దులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

*అశ్వాపురం,ఆగస్టు03,ప్రభాతవార్త.*
జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ జెవిఎల్ శిరీష సూచనలమేరకు గురువారం అశ్వాపురంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్దులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ మాట్లాడుతూ చిన్నారులకు అల్బెండజోల్ సిరప్ తాగించాలని తల్లి దండ్రులకు తెలిపారు. పాఠశాలలోని 204మంది విద్యార్దులకు అల్బెండ జోల్ 400ఎంజి మాత్రలను ఆశావర్కర్ నాగమణి సాయంతో వేశారు. విద్యార్దుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీలు, విద్యార్దులు పాల్గొన్నారు.



# మాయ మాటలు చెబుతూ ఎంపీటీసీలకు ఎరవేస్తున్నారు..

- కల్లబొల్లి మాటలు చెబుతూ కండువాలు కప్పుతున్నారు..- ఎన్నికల్లో ఓడిన కనకయ్య జెడ్పీ ఛైర్మన్ పదవి ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది

**- బీఆర్ఎస్ కార్యకర్తల జోలికొస్తే ఊరుకో**

**- ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**

ఇల్లెందు, ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీలో చేరిన కోరం కనకయ్య ఇల్లెందు నియోజకవర్గంలో తన మనుగడ కోసం అధికార పార్టీ ఎంపీటీసీలకు ఎర వేసి మాయ మాటలు చెప్పి మభ్య పెడుతున్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. గత రెండు రోజుల క్రితం ఇల్లెందులో కాంగ్రెస్ సభలో కోరం కనకయ్య మాయ మాటలు చెప్పి బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలకు కాంగ్రెస్ కండువాలు కప్పారన్నారు. మళ్లీ తిరిగి అదే రోజు కండువాలు కప్పుకున్న ఎంపీటీలు తమ వద్దకు వచ్చి మాకు మాయ మాటలు చెప్పి మాట్లాడుదాం రండి అని పిలిచారని, వార ఎంతో పశ్చాతాప పడుతూ తమ వద్దకు వచ్చి జరిగిన మోసాన్ని తెలిపారని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్‌లో కూడా కోరంకు టికెట్ వచ్చే పరిస్థితి లేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులను మభ్యపెడుతూ తన బలాన్ని చూపేందుకు కోరం కనకయ్య పావులు



కదుపుతున్నారన్నారు. ఆయన కల్లబొల్లి మాటలకు మోసపోయే పరిస్థితి బీఆర్ఎస్ పార్టీ నాయకులు లేరన్న విషయాన్ని గ్రహించాలన్నారు. గత సారస్వతిక ఎన్నికల్లో కనకయ్య ఓడిపోతే జెడ్పీటీసీగా గెలిపించుకొని జెడ్పీ ఛైర్మన్ పదవి ఇస్తే పార్టీకే వెన్నుపోటు పొడిచిన విషయం ప్రజలకు తెలుసన్నారు. పదవి ఇచ్చి మంచి ఉన్నత స్థానంలో నిలబెట్టిన కనకయ్య ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపడి ఉండాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలు చేయడం విచారకరమన్నారు. ఇంటి దేవుడికి దండం పెట్టకుండా, బయట వారికి అన్నం పెడతా అన్న విధంగా కనకయ్య వ్యవహారం ఉందన్నారు. పొంగులేటిని నమ్మి కాంగ్రెస్‌లో చేరిన వారందరికీ టెక్కెట్లు ఇప్పించేందుకు దమ్ము పొంగులేటికి ఉందా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

రానున్న రోజుల్లో పార్టీ మారిన వారి పశ్చాతాప పడే రోజులు వస్తాయన్నారు. పొంగులేటి సభకు ఎంత మంది ప్రజలు వచ్చారు నియోజకవర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన ఎంపీటీసీలు చింత శాంతకుమారి (కొప్పురాయి), పూనెం స్వప్న (కిష్టారం), బానోత్ మౌనిక (తడికలపూడి)లకు మళ్లీ గులాబి కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇకపై దిగజారుడు రాజకీయాలు చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో జరిగిన అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూస్తున్నారని, మీ కల్లబొల్లి మాటలతో నిజాన్ని కప్పలేరని ఎమ్మెల్యే హితవు పలికారు. విలేకరుల సమావేశంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, కార్యదర్శి బి.బాలు, ఉపాధ్యక్షుడు సీహెచ్ సత్యనారాయణ, జిల్లా నాయకులు బి.రామానాయక్, కిషన్‌నాయక్, పాపానాయక్, అనంతుల శ్రీనివాసాచారి, దళపతి శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో బుగ్గవాగుకు మహర్థశ- రూ.9 కోట్లతో సందరీకరణ

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందును చుట్టిముట్టిన బుగ్గవాగుకు మహర్థశ ఏర్పడింది. బుగ్గవాగును సుందరీకరణ కోసం ప్రభుత్వం రూ.9 కోట్ల నిధులు కేటాయించింది. ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కృషితో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కృషితో మంత్రి పువ్వాడ అజయ్ సహకారంతో బుగ్గవాగు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.9 కోట్లు మంజూరీ చేశారని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు



తెలిపారు. గురువారం సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రంజిత్‌లతో మున్సిపల్ ఛైర్మన్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల ఇల్లెందు పట్టణ ప్రజల కల బుగ్గవాగు ప్రక్షాళన కార్యరూపం దాల్చినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు తమ పాలక వర్గం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఇల్లెందు పట్టణ ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కుమారస్వామి, డీఈ నవిన్, ఏఈ శంకర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల స్టంట్ కేసీఆర్ రుణ మాఫీ

***దమ్ముంటే ఆగస్టు 15 లోపు రుణమాఫీ పూర్తి చేయాలి***

***విలేకరులతో మువ్వా, కొండూరు***

*సత్తుపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త:*

రైతులకు రుణమాఫీ చేస్తానని నాలుగేళ్ల క్రితం సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి 3 నెలల్లో ఎన్నికల సమీపిస్తున్న దృష్ట్యా

హడావిడిగా ఇప్పుడు రైతుల రుణాలను మాఫీ చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం ఇది ఎన్నికల స్టంట్ అని డీసీసీబి మాజీ ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్‌లు ఆరోపించారు. సత్తుపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల పక్షపాతి కేసీఆర్ అంటూ ప్రచారం చేస్తున్నారని రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్నా రైతులకు రూ. 1 లక్ష రుణమాఫీ అందికీ వర్తింపజేయాలని ఈ సందర్భంగావారు కేసీఆర్‌కు సవాలా విసిరారు. నాలుగేళ్లలో బ్యాంకులు వసూల్లు చేసిన వడ్డీలు కూడా ఈ



ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు రుణ మాఫీ చేయాలని పదే పదే ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో రుణమాఫీ కేసీఆర్ ప్రకటించాడే తప్ప రైతుల పట్ల ఏమాత్రం చిత్త శుద్ధి లేదని వారు ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో జీరో వడ్డీతో రుణాలు అందాయని,ఇప్పుడు అధిక వడ్డీలు, సబ్సీడిపై వ్యవసాయ పరికరాలు లేవని, వ్యవసాయ విత్తనాల పై రాయితీలు లేవని వారు ఆరోపించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్రంలో మద్యం షాపులు డిసెంబర్ వరకు గడువు ఉన్నప్పటికీ మోసపూరితమైన హామీలు అమలు కోసం మద్యం టెండర్లును అడ్వాన్స్‌గా పిలుస్తున్నారంటే ప్రభుత్వం ఎంత దీన స్థితిలో ఉందో ప్రజలు తెలుసుకోవాలని విజయ్‌బాబు, సుధాకర్‌లు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే రూ.1లక్ష రుణమాఫీ వడ్డీతో సహా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులక నిరుద్యోగ భృతి లేదని, వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారంలేదని, ఆ పంటలను పరిశీలించే నాథుడు లేడు కాని, పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర వెళ్లి అక్కడ రైతులను ఉద్ధరిస్తానని గొప్పలు చెబుతూ అమలు కాని వాగ్దానాలు చేస్తున్నారని వారి మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి కేవలం 100 కుటుంబాల చొప్పున దళిత బంధు ఇచ్చి దళితులను మోసం చేశారని విజయ్‌బాబు, కొండూరులు ఆరోపించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, మున్సిపల్ కౌన్సిలర్‌లు దూదిపాల రాంబాబు, మందపాటి జ్యోతి రవీంధర్‌రెడ్డి, గ్రాండ్ మౌలాలి, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చర్చి ప్రారంభోత్సవానికి కొండూరు, మువ్వా

*తల్లాడ, ఆగస్టు 03, ప్రభాతవార్త*

రెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా చర్చి ప్రారంభోతవానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్, మాజీ డిసిసిబి ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు హాజరయ్యారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పంపిన రూ. 25 వేలను విరాళంగాఅందజేశారు. ఈ కార్యక్ర మంలో పైడిపల్లి రవి, సంఘస్తులు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నారపోగు వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, పోట్రు శ్రీనివాసరావు, గోవిందు శ్రీను,



ఎంపిటిసి బానోత్ నరసింహారావు, మాగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## జీపీ కార్మికుల సమైస్యలను పరిష్కరించాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల వద్ద గురువారం పాల్గొని మాట్లాడారు. సమ్మె నెల రోజులుగా చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని, సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ ఛైర్మన్ తొగర సామేల్ అధ్యక్షత వహించగా, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు, డి.మోహన్‌రావు, జటంగి వెంకన్న, రామిశెట్టి నరసింహారావు, భూక్యా తిరుపతి, లక్ష్మణ్, కిశోర్, విజయ్‌కుమార్; కిరణ్, నాగరాజు, రంజిత్, శ్రీను, ఝాన్సి, కమల, సుమలత పాల్గొన్నారు.

## కండ్ల కలకలానికి అధైర్య పడొద్దు...

***జాగ్రతలు పాటిస్తే సరిపోతుంది: డా॥ వసుందర***

*తిరుమలాయపాలెం, ఆగస్టు 3, ప్రభాతవార్త :*



ప్రస్తుత సమాజంలో ఎంతో మంది కండ్ల కలకలానికి ఇబ్బందులు పడుతున్నారని కానీ దానికి ఎవ్వరు అధైర్య పడొద్దని జాగ్రత్తలు పాటిస్తే ఏలాంటి ప్రమాదం ఉండదని డా॥ వసుందర తెలిపారు. సుబ్లేడు ప్రాథమిక వైద్యశాలలో విలేకరులతో డా॥ వసుందర మాట్లాడుతూ.... అధిక భారీ వర్షాల వల్ల వాతావరణంలో తేమ శాతం ఉండటం వలన ఇలాంటి అంటు వ్యాదులు వ్యాపిస్తాయని జాగ్రత్తలు పాటిస్తూ వ్యక్తిగత శుబ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సరిపోతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లలతో పాటు పాఠశాలల్లో విద్యార్థులకు ఎక్కువగా సోకుతాయని కండ్ల కళకళం వచ్చిన వారిని ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు కండ్ల కలకలం సోకిన వారిని గుర్తిస్తున్నామని తద్వారా మిగతా వారికి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. వీటితో పాటు గ్రామంలో అంటు వ్యాధులు వ్యాపించకుండా వైద్య సిబ్బందిని ఆశా వర్కర్లను ఎప్పటికప్పుడు పరిశ్రమ ప్రాంతాల ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ నీటి కుంటలలో ఉన్న నీటిని కుళాయిలలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నామని బ్లీచింగ్ చల్లిస్తున్నామని ఆమె అన్నారు. దీనికి గ్రామస్తులు గ్రామ సర్పంచులు అందరూ భాగస్వామవుతున్నారని తెలిపారు. సుబ్లేడు ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలకుఏలాంటి వైద్య సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపిపి దొడ్డా

*తల్లాడ, ఆగస్టు 03, ప్రభాతవార్త*



తల్లాడ మండల ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు గురువారం మండల పరిధిలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం తల్లాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కుర్నవల్లి గ్రామంలో సర్పంచ్ అయిలూరి లక్ష్మితో కలిసి జిల్లా పరిషత్ పాఠశాలలో డిజిటల్ క్లాసులను ప్రారంభించారు. కుర్నవల్లి క్లస్టర్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల సమన్వయంతో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంఈఓ దామోదర ప్రసాద్, సర్పంచ్ అయిలూరి లక్ష్మి, విద్యాశాఖ, శిశ సంక్షేమ శాఖ మండల స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, హెచ్‌ఎం. శ్రీనివాసరెడ్డి, వార్డు మెంబర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఆయా శాఖల గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం



**దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీలు ప్రకటించిన సందర్భంగా గురువారం సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఫామాయిల్ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ సభ్యులు రావు జోగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రావు జోగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఐటిశాఖ మాత్యులు కేటీఆర్, జిల్లా రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు పల్లా రాజేశ్వరరెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పిలుపు మేరకు దమ్మపేట సహకార పరపతి కేంద్ర కార్యాలయ ఆవరణలో రైతులు, ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అలాగే బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ రైతులకు ఇచ్చిన హామీల మేరకు రుణ మాఫీ చేయాలని నిర్ణయించడం రైతులు హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రూ. 17 వేల 351 కోట్లు రుణ మాఫీ చేయగా, ఇప్పుడు 29.61 లక్షల రైతుల కుటుంబాలకు రూ. 19 వేల కోట్లు రుణమాఫీ చేసేందుకు సీఎం కేసీఆర్ ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. రైతుల సక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా తీసుకొచ్చిన మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మరో సారి అండగా నిలవాలాని రావు జోగేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి దార మల్లిఖార్జునరావు, ముష్టిబండ సర్పంచ్ తిరుపతిరావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు యార్లగడ్డ బాబు, కూకలకుంట రవి, చినశెట్టి సత్యనారాయణ, పోతినేని వెంకట్రావు, రైతులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## తహశీల్దార్ ను సత్కరించిన ప్రజాప్రతినిధులు



**దమ్మపేటరూరల్,ఆగస్టు 3 ప్రభాతవార్త :** నూతనంగా దమ్మపేట మండల తహశీల్దార్ గా విధులు చేపట్టిన ముజాహిద్ ను స్థానిక ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండల రైతులకు రెవిన్యూపరమైన, రిజిస్ట్రేషన్ పరమైన సేవలను శక్తివంచన లేకుండా, పార్టీలకు అతీతంగా తన విధులను సకాలంలో నిర్వహిస్తానని, అందుకు స్థానిక ప్రజలు, రైతులు, పాత్రికేయులు, వివిద రాజకీయ వర్గాల నాయకులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్, ఉపసర్పంచ్ దారా యుగంధర్, పామాయిల్ డైరెక్టర్ కొయ్యల అచ్యుతరావు, అంకంపాలెంయంపిటిసి సోడెం గంగరాజు మహాలక్ష్మీ, అబ్దుల్ జిన్నా, రాయల నాగేశ్వరరావు, పండూరి వీరబాబు తదితరులు ఉన్నారు.

## తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**



సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో తుమ్మల ను కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త**



జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందం ర్భంగా గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి ప్రియాంక ఆద్వర్యంలోనులిపురుగుల నివారణా మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మెత్తం1 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన 7465 మంది పిల్లలు ఉండగా, 7315 మంది పిల్లలకు ఆల్బెండాజోల్‌మాత్రలను పంపిణీ చేయటం జరిగిందని, ఈ మాత్రలు వేసుకోవటం వలన రక్తహీనత, నీరసం, తలనొప్పి. దురదలువంటివి తగ్గుతాయని, ఇంటువంటి సమస్యలు ఎక్కువశాతం నులిపురుగుల వలననే వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ పద్మ, ప్రిన్సిపల్ కవిత, వైద్య సిబ్బంది కృష్ణయ్య, శారారాణి, వరప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

## నామా ట్రస్ట్ ఖాకీ చొక్కాలు పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నామా ముత్తయ్య ట్రస్ట్ ఆద్వర్యంలో మండలంలోని ఆటో డ్రైవర్‌లకు ఎంపి నామా నాగేశ్వరావు సహకారంతో ఖాకీ చొక్కాలను ఏర్పాటు చేశారు. వీటిని గురువారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా ఆటో డ్రైవర్‌లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావు, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సొసైటీ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, టౌన్ అద్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జుజ్జూరపు వెంకన్న, యుఎస్ ప్రకాషరావు, బిర్రం వెంకటేశ్వరావు, వెంకట నర్సింహం, చిప్పనపల్లి బజారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంకంపాలెంలో నులిపురుగుల నివారణ దినోత్సవం



**దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. విద్యార్థులకు నులిపురుగు నివారణ మందులను తినిపించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దివాకర్, హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సోడెం వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్యామల, వెంకట రమణ, రామకృష్ణ, వీరభద్రం, కృష్ణప్రసాద్, అనూష, రత్న, శ్రీను, గోపాలరావు, భవాని పాల్గొన్నారు.

## మల్కారంలో కెసిఆర్ చిత్రానికి పాలాభిషేకం



**దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కారం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రైతుల రుణమాఫీ చేయనున్నట్లు ప్రకటించిన నేపధ్యంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు చేతుల మీదుగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కునుసోత్ రూప్‌సింగ్, లచ్చాపురం సర్పంచ్ తోట రాజు, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత అంకత ఉమామహేశ్వరరావు, బుద్దే కోటేశ్వరావు, బాలాజీ, జేమ్స్, వీరయ్య, నరాజ్, పుల్లారావు పాల్గొన్నారు.

## ఎస్‌టిఓ కార్యాలయంలో పాము కలకలం

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** అశ్వారావుపేటలో గల ఎస్‌టిఓ కార్యాలయంలో గురువారం ఉదయం పాము కలకలం సృష్టించింది. ఉదయం కార్యాలయంలోకి వెళ్ళిన పాము దాదాపు రెండు గంటల సేపు ఉద్యోగులను, సిబ్బందిని, స్థానికులను ముప్పు తిప్పలు పెట్టింది. చివరకు ఆ పామును కర్రలతో కొట్టి చంపారు.

## తల్లిపాలే బిడకు మేలు

**అన్నపురెడ్డిపల్లి,:** తల్లిపాలే బిడ్డకు శ్రేయష్కరమని, పోత పాల వల్ల శిశువులలో ఎదుగుదలలో లోపంతో పాటు, భవిష్యత్తులోఅనారోగ్య సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందని సూపర్వైజర్ గంగాజలం అన్నారు. గురువారం అన్నదైవం అంగన్‌వాడీ సెంటర్లో తల్లిపాల విశిష్టత పై తల్లులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు, పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరగాలంటే తల్లిపాలు తప్పక పట్టించాలన్నారు. అనంతరం పిల్లలకు నులిపురుగుల మాత్రను అందజేశారు.

## అంటువ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



**దమ్మపేటరూరల్,ఆగస్టు 3 ప్రభాతవార్త :** పంచాయితీ కార్మికులు గత కొన్నిరోజులుగా సమ్మెచేస్తున్న క్రమంలో స్థానిక మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వాహబ్ ఆధ్వర్యంలో గురువారం పంచాయితీ కార్మికులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పల్లె ప్రాంతాలలో దాదాపుగా 30 రోజులనుండి పారిశుద్యం పేరుకుపోయిందని, దాని వలన క్రిమి కీటకాలు చేరి అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. పంచాయితీ కార్మికులు సమ్మెలో ఉన్నందున పారిశుద్య సమస్యలు పెరుగుతున్నాయని, ప్రభుత్వం స్పందించి అవకాశం ఉన్నంత మేరకు వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు మండల డాక్టర్స్ పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనుల పరిశీలన

**దమ్మపేటరూరల్,ఆగస్టు 3 ప్రభాతవార్త :**



మండల పరిదిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి కార్యక్రమ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే నాణ్యతా ప్రమాణాలతో పనులను చేపట్టాలని జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కోరారు. గురువారం ఆయన పాఠశాలను పరిశీలించి సంబందిత కాంట్రాక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు చేత త్వరలోనే ప్రారంభించడానికి సన్నాహ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో యంపిపి సోయం ప్రసాద్, యంఇవో కీసరి లక్ష్మీ, ఐబి ఏఇ శ్రీ కుమార్, పాఠశాల ఎచ్ ఎం జగపతి, మెచ్చు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు

**దమ్మపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి సాలమ్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గురవాయిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు తప్పనిసరిగా పట్టించాలని, ముర్రిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని, 6నెలల వరకూ పాలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఝాన్సీ, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# చేను విషయంలో పంచాయతీ

**- ప్రభుత్వం కేటాయించిందంటూ మాజీ నక్సలైట్ -ఆధారాలు ఉన్నాయి... భూమి మాదే... ప్రత్యర్థి-పంచాయితీకి ఆజ్యం పోసిన రెవెన్యూ శాఖ**



*కారేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :* కారేపల్లి భూముల విషయంలో రెవిన్యూ శాఖ సరైన రీతిలో వ్యవహరించకపోవడంతో ప్రత్యర్థుల మధ్య పంచాయితీగా మారి భూమి మాది అంటే మాదని వాగ్వాదానికి దిగి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకునే వరకు వెళ్ళింది. వివాదాస్పదంగా మారిన తీరుకు నిదర్శనం. సింగరేణి మండలంలో గురువారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం కమలాపురం గ్రామ పంచాయితీలో 147/7/, 147/8 సర్వే నెంబర్‌కు సంబందించిన భూమి యందు తనకు 2006వ సంవత్సరంలో పునరావాస కల్పనలో భాగంగా మాజీ నక్సలైట్లు గలిగ కోటయ్య, అలెం కృష్ణ మరొకరికి ప్రభుత్వం ఇచ్చిందని ఈ భూమి మాది అని సేద్యం చేసుకునేందుకు భూమి వద్దకు అలెన్ కృష్ణ, గలిగా రాజేష్‌లు ట్రాక్టర్ తీసుకువచ్చి చేను దున్నేందుకు రాగా ప్రస్తుతం చేను సేద్యం చేసుకుంటున్నా చాంగంటి వెంకటేశ్వర్లు, రామయ్య, క్రిష్ణయ్య, మన్మధరావులతో పాటు 1960వ సంవత్సరం నుండి మా తాతల తండ్రుల వద్ద నుండి భూమి సేద్యం చేసుకుంటున్నామని భూమిపైన మేమే ఉన్నామని వాపోయారు. దీంతో అలెన్ కృష్ణ మేకు కేవలం 10సంవత్సరాలు లీసన్ల మాత్రమే ఇచ్చామని పేర్కొన్నారు. కాగా ఇదే సర్వే నెంబర్లు తనకు భూమి సైతం ఉందని కమలాపురానికి చెందిన గుగులోతు శ్రీను అడగగా అక్కడ కొంత వాగ్వాదానికి తెరలేచింది. ఈ సమస్యపై అక్కడికి చేరుకున్న హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులకు గుగులోత్ శ్రీనుకు మధ్య కొంత వాగ్వాదం జరిగింది. అక్కడే ఉన్న గ్రామస్తులు కలగజేసుకోవడంతో వాగ్వాదం సద్దుమణిగింది. మండల రెవిన్యూ అధికారులు చొరవ తీసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని స్థానికులు భావిస్తున్నారు.




## గిరిజనుల అణచివేతకు నూతన అటవీ పాలసీ

*కారేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :* ఆదివాసీల అభివృద్ధి పాలక ప్రభుత్వాలకు పట్టడం లేదని కేంద్రంలోని బీజేపీ నూతన అటవీ సంరక్షణ నియమావళి, పర్యావరణ పరిరక్షణకు చట్ట సవరణ బిల్లు తీసుకొస్తుందని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ గురువారం విమర్శించారు. మానిక్యారంలో జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంల మాట్లాడుతూ.... ఆదివాసీల అభివృద్ధి పాలకులకు పట్టటం లేదని అటవీ హక్కు చట్టం ప్రకారం గిరిజనులను 10 ఎకరాలు సాగు పోడుకు పట్టాలు ఇవ్వాలని, నిబంధనను కాలరాయటానికి ఈ చట్టాల ద్వారా గిరిజనులకు అడవిపై హక్కు లేకుండా చేసి 5వ షెడ్యూల్ ఏరియాలో అపారమైన సహజ వనరులు, ఖనిజాలను పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు కుట్ర జరుగుతుందన్నారు. పోడు సాగు చేస్తున్న గిరిజనులందరికి గ్రామ సభ ఆమోదం ప్రకారం హక్కులు కల్పిస్తామని దాని ఆచరణలో చూపలేదన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన ఆదివాసీ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కరపటి సీతారామలు, సూరబాక దనమ్మ, ఎరిపోతు భద్రయ్య, పొడుగు పెంటయ్య, కుర్సం శ్రీను, ఈసం వెంకటేశ్వర్లు, కల్తి రామచంద్రు, పూనెం బాబు, చరప వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# "సొమ్ము ఒకడిది... సోకు ఒకడిది"లా ప్రభుత్వం పనితీరు



*కారేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :* ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రయోజనాన్ని ఆశించి కేంద్ర ప్రభుత్వం నిదులు మంజూరు చేస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "సొమ్ము ఒకడిది... సోకు ఒకడిది" అన్న చందంలా వ్యవహరిస్తుందని కేంద్ర ప్రభుత్వంపై పసలేని విమర్శలు చేస్తోందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దనసరి శ్రీను అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 9సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎటువంటి హామీలు ఇవ్వకపోయినా దేశంలోని అన్ని రాష్ట్రాలకు వర్తింప చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పథకాల అమలులో తన వాటా అందజేస్తుందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, ఇలా చెప్పుకుంటూ పోతే త్రపి పథకంలో కేంద్ర వాటా ఉందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం విమర్శలు చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తుందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గత 9ఏళ్ళుగా ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలన్నీ ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. 3ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం, సొంత జాగాలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం, ఇలాంటి అనేక కార్యక్రమాలను పక్కన పెట్టేసిందన్నారు. స్వరాష్ట్రంలో ప్రజలు బాగుపడతారని అన్ని వర్గాల వారు ఉద్యమంలో పాల్గొని రాష్ట్రాన్ని సాధిస్తే, తెలంగాణ రాష్ట్రంలో ఏ సమస్య పరిష్కారానికైనా ఉద్యమం చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఎండగట్టి ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించనున్నామన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీని ప్రత్యామ్నాయంగా చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ఈ విషం స్పష్టం అవుతుందన్నారు. కాగా మండల ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి ప్రదీప్, మండల ఉపాధ్యక్షులుగా ఈసం భాస్కర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మేకల మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ రాథోడ్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, సింగరేణి మండల ఇన్‌చార్జ్ కొవ్వూరి నాగేశ్వరరావు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, రాష్ట్ర గిరిజన మోర్చా కన్వీనర్ శ్రీను, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు దుద్దుకూరి కార్తీక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొదెం రామ్మూర్తి, భూక్యా సుజాత, నాయకులు మాన్సింగ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన మండల తహాశీల్దార్

*కారేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :*



మండల తహాశీల్దార్‌గా వంకాయల సురేష్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన శ్రీనివాసరావు మణుగూరు బదిలీపై వెళ్ళారు. సురేష్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



*వైరా,ఆగస్ట్03,ప్రభాతవార్త:* వైరాలో మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయం నందు గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రధాత రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ అని, తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రుణమాఫి చేయడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రుణమాఫితో రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని, ప్రతి రైతు కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తా వెంకటేశ్వరరావు, పారుపల్లి నాగం, కిలారు కిరణ్‌కుమార్, ముత్తమాల విజయరాజు, పాముల వెంకటేశ్వర్లు, దొంతెబోయిన గోపి, గుజ్జర్లపూడి దేవరాజు, కారుకొండ బోసు, నల్లబోలు వెంకటరెడ్డి, యండ్రాతి గోపాలరావు, వల్లెపు రాము, ప్రమోద్, ఇలారపు వాసు, ఉపేందర్, ఏలూరి నర్సింహరావు, మన్నే రమేష్,సైదులు పాల్గొన్నారు.

## రైతు ఆపద్బాంధవుడు కేసీఆర్

*కారేపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఆపద్బాంధవుడుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నాడని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల రైతు బంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావులు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకంచేసి, స్వీట్లు పంచుకుంటూ, బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రైతుల అభివృద్ధి వారి శ్రేయస్సు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన సంక్షేమ పథకాలతో రైతులను కంటికి రెప్పలా 75సంవత్సరాలలో రైతుల కోసం దీర్ఘ ఆలోచన వారి సంక్షేమం కోసం ఏ ప్రభుత్వం ఆలోచించలేదని, 2సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాలను అదనంగా సాగులోకి తెచ్చి 24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ రైతుబంధు పెట్టుబడి సహాయంతో రైతాంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మనదని, రైతు మరణిస్తే రైతు భీమాద్వారా ఆపదలో ఆదుకుంటు భరోసా కల్పిస్తూ రైతు అభ్యున్నతే లక్ష్యంగా రైతుల కోసం ప్రయోగాత్మక పథకాలు చేపడుతూ 3కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసి దేశానికే ధాన్య భాండాగారంగా రాష్ట్రం పేరందుతుందని,వ వరి పంట పండించడంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ముత్యాల సత్యనారాయణ, మండల రైతుబంధు కన్వీనర్ ఈశాల నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్ బానోత్ కుమార్, కురసం సత్యనారాయణ, బానోత్ మారు సక్రు, సొసైటీ డైరెక్టర్లు మర్సకట్ల రోశయ్య , దేగల ఉపేందర్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, మండల మహిళ అధ్యక్షురాలు బానోత్ పద్మావతి, మండల



ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, నాయకులు అడపా పుల్లారావు, సుడిగాలి బిక్షమయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్‌నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, యూత్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, షక్ర్ శంషుద్దీన్, మండల యువజన నాయకులు బానోత్ కోటి, గుగులోత్ హారు, ఉప సర్పంచ్లఏఉ మణికొండ నాగేశ్వరరావు, భూక్యా చాందిని, షాదిఖాన చైర్మన్ షేక్ షఫీ, నాయకులు నాగండ్ల సీతయ్య, షేక్ సంసుద్దీన్, తొగరు రమేష్, బానోత్ఖ వీరన్న (చక్రం), చెవుల చందు, కల్తీ అరుణ్‌కుమార్, మౌలాలి, బన్సీలాల్, తొగరు శ్రీను, అదెర్ల రామారావు, సయ్యదు అజ్జద్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్ టు డోర్ క్యాంపెయిన్ శిక్షణా తరగతులు

*వైరా,ఆగస్ట్03,ప్రభాతవార్త:* వైరా నియోజకవర్గస్థాయి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమినమ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన యూత్ జోడో బూత్ జోడో డోర్ టు డోర్ క్యాంపెయిన్ శిక్షణా తరగతులు నిర్వహించారు. యూత్ కాంగ్రేస్ చేపట్టిన యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రతి నియోజకవర్గంలో బూత్ లెవెల్‌లో నికాశమైన యూత్ నాయకులను తయారు చేసి పార్టీని బోలపేతం చేయడం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయించడానికి ఈ ప్రోగ్రామ్‌ని తీసుకొచ్చింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , జిల్లా యువజన కాంగ్రేస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోతు రాందాస్‌నాయక్, బానోతు బాలాజీ, వడ్డే నారాయణరావు,దొబ్బల సౌజన్య, బానోతు విజయబాయి, రామ్మూర్తి నాయక్, బొర్రా రాజశేఖర్, శీలం వెంకటనర్సి రెడినడ, ఏదునూరి సీతారాములు, మట్టూరి కృష్ణారావు, బొళ్ళ గంగారావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రూ.15వేలు విలువ గల మందులు పంపిణీ

*వైరా,ఆగస్ట్03,ప్రభాతవార్త:* వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ వుండ్రు వరలక్ష్మినమ ఆధ్వర్యంలో గురువారం వానాకాలంలో వైరల్ ఫివర్‌తో పాటుగా సీజనల్ ఇన్ఫెక్షన్ వలన వచ్చే కళ్ళకలకను నివారించడానికి వైరాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల సాంఘిక సంక్షేమ న్యాలిటిల్ ఫ్లవర్స్ స్కూల్ విద్యార్థులకు రూ.15వేలు గల చుక్కల మందును అందించారు. లయన్ పాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ కళ్ళు ఎర్రబడటం, కంటి నుండి నీరు కారడం, వాపు రావడం వంటివి కళ్ళకలక ముఖ్య లక్షణాలుగా గుర్తించాలని, దీనిపట్ల అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, యనమద్ది శ్రీను, వుయ్యూరి రామకృష్ణ, మరికంటి శివ, పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*పెనుబల్లి, ఆగస్టు 03, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల ఋణమాఫీ చేస్తానని ప్రకటించడం పట్ల గురువారం మండల పరిధిలోని పెనుబల్లి రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి, పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, మార్కెట్ కమిటి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, కోటగిరి సుధాకర్‌బాబు, పెనుబల్లి సర్పంచ్ తావు నాయక్, ఎంపిటిసి చీపి లక్ష్మీకాంతం, మండల ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, నరుకుళ్ళ వెంకటేశ్వరరావు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నిరంజన్ గౌడ్, సండ్ర యువసేన మల్లెల సతీష్, పొట్లపల్లి నాగ ప్రసాద్, మరకాల చంటి, వెలివల పుల్లయ్య, రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయుకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలో ఉన్న ఎనిమిది రైతు వేదికల వద్ద సంబరాలు జరుపుకున్నారు.





### రైతుల ఋణమాఫీ పట్ల రైతుల హర్షం

*కల్లూరు, ఆగస్టు 03, (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు లక్ష రూపాయలు ఋణమాఫీ ఆదేశాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కల్లూరు పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, యావత్ రైతాంగం పక్షాన కేసీఆర్‌కు, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షపాతి, రైతు బాంధవుడు కేసీఆర్ అని, రైతుల పక్షాన పోరాడే ప్రజా నాయకుడు ఎమ్మెల్యే సండ్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




### నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ

*కల్లూరు, (ప్రభాతవార్త)*



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని కల్లూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ లక్కినేని నీరజా రఘు ప్రారంభించారు. గురువారం 256 మంది బాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. రమేష్, డాక్టర్ నవ్యకాంత్, సిహెచ్. రేవతి, గుండవనేని రామారావు, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సహకరించండి



*కల్లూరు, ఆగస్టు 03, (ప్రభాతవార్త)*

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నంరాజును గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయటం కోసం మీ వంతు సహకారం మాకు అందించాలని కోరారు. అలాగే చెన్నూరు గ్రామానికి చెందిన మండవ శ్రీనును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నాయకులు యాస వెంకటేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, అభిలాష్, నరేంద్ర పాల్గొన్నారు.

# ఎంపిడిఓ రవీంద్రారెడ్డి బదిలీ- ఇంఛార్జి ఎంపిడిఓగా కొండపల్లి శ్రీదేవి

*తల్లాడ, ఆగస్టు 03, (ప్రభాతవార్త)*

తల్లాడ ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి తిరుమలాయపాలెం ఎంపిడిఓగా బదిలీ అయ్యారు. తల్లాడ ఎంపిఓగా విధులు నిర్వర్తిస్తున్న కొండపల్లి శ్రీదేవిని ఇంఛార్జి (ఎఫ్ఏసి) ఎంపిడిఓగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. 2019 డిసెంబర్ నెలలో ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రారెడ్డి గ్రామపంచాయితీల అభివృద్ధికి కృషిచేశారు. ప్రభుత్వం అమలుచేసిన పథకాలను సమర్ధవంతంగా నిర్వర్తించారనే పేరుంది. పంచాయితీలకు ప్రభుత్వం ట్రాక్టర్లు కొనుగోలు చేయించడంలో, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, వైకుంఠధామాలను నిర్మింపజేయటంలో ఎంపిడిఓ పంచాయితీ పాలకవర్గాలపై ఒత్తిడి తెచ్చి అందంగా తీర్చిదిద్దారు. ఒక మాటలో చెప్పాలంటే ప్రభుత్వ లక్ష్యాలను అమలుచేశారని చెప్పవచ్చు. అలాగే ఎంపిఈఓగా విధులు నిర్వర్తిస్తున్న కొండపల్లి శ్రీదేవి మొన్నటివరకు వైరా ఇంఛార్జి ఎంపిడిఓగా పనిచేశారు. ఆమె తల్లాడకు ఎంపిడిఓగా చేయాలనే కోరిక ఎన్నికల కమీషన్ ఆదేశాలతో ఎంపిడిఓల బదిలీల నేపథ్యంలో శ్రీదేవి ఇంఛార్జి ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమె కూడా కొన్ని సందర్భాల్లో ముక్కుసూటిగా వ్యవహరిస్తారనే పేరుంది.





### తల్లాడ తహశీల్దార్‌గా రవికుమార్..?

తహశీల్దార్ల బదిలీల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం నుండి రవికుమార్ తల్లాడ తహశీల్దార్‌గా రానున్నారని తెలిసింది. తల్లాడ తహశీల్దార్ గంటా శ్రీలత డిప్యూటి కలెక్టర్‌గా పదోన్నతితో సిద్దిపేట బదిలీ కాగా, నాటకీయ పరిణామాల మధ్య రాత్రికి రాత్రే ఖమ్మం డిఎస్ఓగా నియమితులయ్యారు. జనవరి 10, 2022న తహశీల్దార్ల బదిలీల్లో భాగంగా ఈమెకు ఖమ్మం రూరల్‌కు బదిలీ కాగా రాత్రికి రాత్రే ఆమె బదిలీ నిలిచిపోగా, నేలకొండపల్లి తహశీల్దార్ సుమను రూరల్ తహశీల్దార్‌గా నియమించారు. తాజాగా కల్లూరు డిప్యూటి తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న బాబ్జిను తల్లాడకు ఇంఛార్జి తహశీల్దార్‌గా నియమించడం కోసం ఏర్పాట్లు చేసి కల్లూరుకు బదిలీ అయిన రవికుమార్‌ను తల్లాడకు రెగ్యులర్ తహశీల్దార్‌గా రానున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా రెవెన్యూలో బదిలీలు రాత్రికి రాత్రే మారటంతో రెవెన్యూ వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది.

### ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన అశోక చక్రవర్తి

*కల్లూరు, ఆగస్టు 03, (ప్రభాతవార్త)*



కల్లూరు ఆర్డిఓగా అశోక చక్రవర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011లో చింతూరులో మొదటిగా తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని అనంతరం ఖమ్మం, కొత్తగూడెం, మంచిర్యాల, టేకులపల్లి, భద్రాచలం తదితర ప్రాంతాలలో తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించి, కొత్తగూడెం కలెక్టరేట్లో ఇంఛార్జి డిఈఓగా పనిచేస్తూ పదోన్నతిపై కల్లూరు ఆర్డిఓగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లో ఉన్న సమస్యలకు సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్య లను నేరుగా తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. జన్మదినోత్సవ వేడుకలు కార్యాలయంలో సిబ్బంది మధ్య జరుపుకున్నారు.

# గ్రామాలలో పండుగ వాతావరణం

### రైతు వేధికల వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం

*సత్తుపల్లి, ఆగస్టు 03, (ప్రభాతవార్త):*

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు బ్యాంకులలో తీసుకున్న రుణాలు రూ. 1లక్ష రుణ మాఫీ చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో సత్తుపల్లి నియోజకర్గంలోని మండల కేంద్రాలలో మరియు గ్రామాలలోని రైతు వేదికల వద్ద గురువారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు మరియు రైతులు, బీఆర్ఎస్ మండల పార్టీ మరియు గ్రామశాఖ అధ్యక్షులు, రైతులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాలాభిషేకం నిర్వహించారు సత్తుపల్లిలో బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎంపీపీ దొడ్డా హైమావతి, డిసిసిబి డైరక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షుడు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు వీరపనేని రాధిక బాబి, మట్టా ప్రసాద్, అనీల్, షేక్ చాంద్‌పాషా, విజయ నిర్మల, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.



*గ్రామాలలో పండుగ వాతావరణం :* సీఎం కేసీఆర్ రూ. 1 లక్ష రైతులకు రుణ మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో రైతుల్లో ఆనందోత్సాలు వెల్లివిరిశాయి. రుణమాఫీ అమలు గురవారం నుండే అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేడంతో గ్రామాలలోని ఆయా రైతు వేదికల వద్ద సీఎం కేసీఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తూ బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచి రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. గంగారం రైతు వేధిక వద్ద మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మంద పాటి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మాదిరాజు వాసుదేవరావు ఆధ్వర్యం లో , సదాశివుని పాలెం రైతువేధిక వద్ద సర్పంచ్, ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో, కొత్తూరు రైతువేధిక వద్ద సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో, కాకర్లపల్లి రైతు వేధిక వద్ద కంచర్ల రమాదేవి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మరియు బేతిపల్లిలో సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతు బంధు సమితి కో ఆర్డినేటర్‌లు మరియు రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఈ సంబరాలలో పాల్గొని వేడుకలు జరుపుకున్నారు.



### అరుణాచల గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సు ఏర్పాటు

*సత్తుపల్లి, ఆగస్టు 02, (ప్రభాతవార్త):*

ఈనెల 29న తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదర్శనకు భక్తుల సౌకర్యార్ధం ప్రతి పౌర్ణమికి సత్తుపల్లి ఆర్టీసి డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిఎం యు. రాజ్యలక్ష్మీ తెలిపారు. ఈ యాత్రకు సబంధించిన కరపత్రాలను డిపో మేనేజర్ రాజ్యలక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సూపర్ లగ్జరీ 99599 నెంబర్ గల బస్సు ఆగస్టు 29, సెప్టెంబర్ 27, అక్టోబర్ 27, నవంబర్ 25,డిసెంబర్ 25 వ తేదీలలో సత్తుపల్లి డిపో నుండి తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఒక్కొక్కరికీ బస్సు చార్జి రూ. 3300 ఉంటుందని ముందుగానే చార్జీలు చెల్లించి రిజర్వేషన్ చేయించుకోవాలని అన్నారు. మార్గ మధ్యంలో వసతి మరియు భోజన ఖర్చు ఎవరివి వారే భరించాల్సి ఉంటుందని తెలిపారు. మార్గ మధ్యంలో శ్రీ కాలహస్తి, కానిపాకం దేవాలయాలు దర్శనం ఉంటుందని, అనంతరం అరుణాచల గిరి ప్రదర్శనం ఉంటుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో శ్రీపురంలోని గోల్డెన్ టెంపుల్ దర్శనం చేయించి సత్తుపల్లికి చేరుకుంటుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం రాజ్యలక్ష్మీ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# కందాళ ఫౌండేషన్ ద్వారా 25వేల మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త

పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న విద్యార్థులకు సుమారు రూ. 70లక్షల వ్యయంతో 25వేల మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కుమార్తె దీప్తిరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో కందాళ ఉపేందర్‌రెడ్డి ఎంతో మంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆపదలో ఉన్న వారికి సొంత నిదులతో ఖర్చు చేస్తూ ఆదుకుంటూ వస్తున్నారని, వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారని ఆమె అన్నారు. అనంతరం మా తాతల కాలం నుండి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న కందాళ ఉపేందర్‌రెడ్డి కుటుంబం పేద విద్యార్థులు చదువుకుంటే వారి



జీవితాలు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో ఎంతో మంది విద్యార్థులను కందాళ ఫౌండేషన్ ద్వారా కోచింగులు ఇప్పించ్చారని, ఇప్పుడు పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు ఇవ్వడం చాలా సంతోషాన్ని ఇస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు భాషబోయిన వీరన్న డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రామడుగు సురేష్‌రావు, సర్పంచులు భాషబోయిన శైలజ, బోడమందనాయక్, వాంకుడోత్ బిచ్చనాయక్, ఆర్మీ రవి, పోలేపొంగు వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ కామల్ల వీరయ్య, పోలేపొంగు రామచంద్ర, ఎంపీటీసీ నంద తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ ఆద్వర్యంలో రుణమాఫీ సంబురాలు



ఖమ్మం (రూరల్), ఆగస్టు 3, ప్రభాతవార్త :

పాలేరు నియోజకవర్గం ఎంఎల్ఏ కందాల ఉపేందర్‌రెడ్డి ఆదేశానుసారం ఖమ్మం రూరల్ మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు బెల్లం వేణుగోపాల్ ఆధ్వర్యంలో రుణమాఫీ సంబురాలు నిర్వహించారు. మండలంలోని కొండాపురం గ్రామంలో జరిగిన ఈ సంబురాలకు ఆయా గ్రామాలకు చెందిన సాగు రైతులు, రతైఉ కూలీలతో కలిసి హాజరైన జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, ఎంపీపీ బెల్లం ఉమా హాజరైయ్యారు. పంట పొలంలో నారు కట్టలతో రైతులు కేసీఆర్ అక్షరాలు రాసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వందలాదిగా తరలి వచ్చిన రైతులతో కలిసి ప్రజాప్రతినిదులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పంట పొలంలో పాలాభిషేకం చేశారు. బీడు భూములు నెర్రెలు బారిన మా ఈ నేలలకు జవసత్వాలు తీసుకువచ్చిన మహానాయకుడు మా పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని వారు పేర్కొన్నారు. భూమి, ఆకాశం రైతులు ఉన్నంత కాలం సీఎం కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమలో రైతుబంధు సమితి మండల అద్యక్షులు అక్కినపల్లి వెంకన్న, సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్, స్దానిక సర్పంచ్‌ని విజయలక్ష్మి, పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, వెంపటి రవి, బండి సతీష్, ఆయా గ్రామల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇతరవ ప్రజా ప్రతినిధులు, రైతుబందు సమవగవ బాద్యులు సాగు రైతులు రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### -పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్

నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:

విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. జాతీయ నులిపురుగుల నివారణా కార్యక్రమంలో భాగంగా గురువారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు విద్యార్థినులకు నులిపురుగుల నివారణ మాత్రలను ఆయన పంపిణీ చేసారు. పిల్లల ఆరోగ్యం పై నులిపురుగుల సంక్రమణ ప్రభావం గురించి ఆయన చెప్పారు. నులిపురుగులు నిర్మూలించబడి మంచి ఆరోగ్యం కల్గి ఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల వైస్ ప్రిన్స్‌పాల్ ఇ.ప్రమీాల, హెచ్‌ఇవోలు వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్ఎం యశోధ, ఆశవర్కర్ కళావతి, పాఠశాల స్టాఫ్ నర్సు టి.అనిత తదితరులు పాల్గొన్నారు.

## రైతుల దశాబ్దాల కల నేరవేర్చిన ఎమ్మెల్యే కందాళ

ఖమ్మం (రూరల్)/ ఆగస్టు 3, ప్రభాతవార్త :

కూసుమంచి మండల రైతాంగానికి వుభవార్త పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతోఎస్ఆర్ఎస్‌పి స్టేజి 2 7ఆర్ కాల్వ అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులు త్వరితగతిన ప్రారంభం కానున్నాయని తెలిపారు. కూసుమంచి లోక్యాతండ, గంగబండతండా, జుజ్జురావుపేట పంచాయితీల పరిధిలో గల సుమారు 6వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ కాల్వ పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని దీనికి సంబందించి భూములు కోల్పోయిన 13మంది రైతులకు రూ. 1 కోటి 66లక్షలు వారి ఎకౌంట్లలో జమా చేసినట్లు మన ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ కాల్వ పనులను ఎమెమమల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో హైకోర్టు నందు రైతుల పక్షాన ప్రత్యేక న్యాయవాదిని ఏర్పాటు చేసి భూములు కోల్పోయిన రైతులకు పూర్తి నష్టపరిహారాన్ని అందించే విధంగా కృషి చేశారు. దీంతో ఎన్నో ఏళ్ళుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల కల నెరవేరనుంది.

## టీచర్ హ్యాండ్ బుక్, విద్యార్థుల వర్క్‌బుక్‌లను సద్వినియోగం చేసుకోండి

ఖమ్మం (రూరల్), ఆగస్టు 3, ప్రభాతవార్త :



స్దానిక బాల జ్యోతి రెమిడియల్ పాఠశాలలో జరుగుతున్న ఖమ్మం రూరల్ మండల తొలిమెట్టు ప్రాథమిక స్దాయి తెలుగు ఉపాద్యాయుల శిక్షణ శిబిరాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ సందర్శించి ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు బోధనపాబ్యాసన ప్రక్రియను సులభతరం చేసేందుకు టీచర్లకు హ్యాండ్ బుక్, ప్రతి తరగతి విద్యార్థులుకు వర్క్ బుక్ తయారు చేసి ఇచ్చిందని, అందులో ఉన్న సోపానాల ప్రకారం బోధించి విద్యార్థుల చేత వర్క్ బుక్స్ పూర్తి చేయించి వారిలో ఆశించిన సామర్ద్యాలను సాధించాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. మొదటి 45నిమిషాలు పాఠ్యప్రణాళికలలో ఉన్న సోపానాల ప్రకారం అర్దవంతమైన బోధన చేసి 2వ 45నిమిషాలలో అభ్యాస పత్రాల సాధన చేయించాలని వీటి ద్వారా విద్యార్థులలో ఆశించిన అబ్యసన ఫలితాలు రామట్టుట సులువుతుందని ఆయన తెలిపారు. కావున ఉపాద్యాయులందరూ వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులతో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వీరస్వామి, కోర్సు కో ఆర్డినేటర్ అజిత, రిసోర్స్ పర్సన్స్ రామకృష్ణ, రాజు, సుందర్‌లు పాల్గొన్నారు. ..






## రైతాంగ సంక్షేమమే ముఖ్యమంత్రి కేసిఆర్ ధ్యేయం

### -సిఎం కేసిఆర్ చిత్రపటంకు పాలాభిషేకం చేసిన ఉన్నం బ్రహ్మయ్య



నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:

రైతాంగ సంక్షేమమే ముఖ్యమంత్రి కేసిఆర్ ధ్యేయమని, రైతు పక్షపాతి సిఎం కేసిఆర్ అని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని ఆయన ఘనంగా కొనియాడారు. రైతుల రుణమాఫీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడం పట్ల గురువారం నేలకొండపల్లి నందు బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటంకు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కొండా కనకప్రసాదు, పిన్నబోయిన కోటేశ్వరరావు, పగిడికత్తుల రాంబాబు, లింగం యలమంద, కాండూరి ప్రసాదు, దాసరి ఉదయ్, చింతల వెంకటేష్, మాదాసు ఆదాం, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్దాయికి ఎదగాలి



నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్దాయికి ఎదగాలని పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడించారు. పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల నందు చదువుఏతున్న 170 మంది విద్యార్ధినీ, విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, జామెట్రి బాక్స్‌లను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలోపైనంపల్లి గ్రామ సర్పంచ్ కోంద్రు విజయలక్ష్మి, ఎంపిటిసి మెంబర్ ఉసిరికాయల లక్ష్మయ్య, గ్రామ రైతుబంధు కన్వీనర్ వీరారెడ్డి, పిఏసిఎస్ డైరక్టర్‌లు చిట్ల భాస్కరరెడ్డి, వేనేపల్లి నాగేశ్వరరావు, చల్లగుండ్ల వెంకటరామయ్య, కుక్కల నాగరాణి, సొసైటి సిఇవో జగదీష్ , సిబ్బంది రాంబాబు, ప్రవీణ్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాలొన్నారు.

## ఎస్సై సతీష్‌కు సన్మానం

నేలకొండపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త:



నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బొల్లగాని సతీష్‌ను గురువారం స్దానిక వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కల్సి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎస్సై సతీష్‌కు వారు స్వీట్లు అందచేసారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కార్యదర్శి గెల్లా శ్రీధర్ (వాసు), కోశాధికారి శేఖర్, సంఘం మాజీ అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు, కొప్పు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతంలో పర్యటించిన కేంద్ర అధికారుల బృందం



**అశ్వాపురం,ఆగస్టు03,ప్రభాతవార్త.** ఎడతెరిపిలేని వర్షాలు,గోదావరి వరదలకు జిల్లాలో తీవ్రనష్టం వాటిల్లినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. గురువారం ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని వర్షాలు,గోదావరి వరదల ముంపుకు దెబ్బతిన్న నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేదుకు జాతీయ విపత్తులు, హోం మంత్రిత్వశాఖ సలహాదారు కునాల్ సత్యార్థి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోలా, సెంట్రల్ వాటర్ కమీషన్ డైరెక్టర్ రమేష్‌కుమార్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ డిప్యూటీ డైరెక్టర్ భయా పాండే,నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ శ్రీనివాసులు,ఆయిల్ సీడ్స్ డైరెక్టర్ డాక్టర్ పొన్నుస్వామి,ఐఈఎస్ రీజనల్ అధికారి ఎస్‌కే కుష్వా అధికారుల బృందం పర్యటించారు. బుధవారం రాత్రి ఐటీసీ చేరుకున్న అధికారుల బృందం గురవారం ఉదయ ం వర్షాలు,వరదలు జరిగిన నష్టాలపై ఐటీడీఏ సమావేశపు హాలులో ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక వర్షాలకు దెబ్బతిన్న ఇళ్ళు, రహదారులు, పంటలు, లింకురోడ్లు, పశుసంపద, మిషన్ భగీరథ పథకాలు, ఇరిగేషన్ చెక్‌డ్యాంలను వివరించారు. అనంతరం మండలంలోని ఆనందాపురంలో గోదావరి వరదలకు నీటమునిగిన పంటలను పరిశీలించి,రైతులతో మాట్లాడారు. వరిపైరు 124ఎకరాలలో, పత్తి 486 ఎకరాలలో దెబ్బతిన్నట్లు అంచనా వేశారు.పర్యటనలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ వినీత్,భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్,డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు,జిల్లా వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ స్థానిక ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శించి పిల్లలతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా వారితో మమేకమై పాఠశాలలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 450మంది పిల్లలున్నట్లు, ఉన్న టాయిలెట్, బ్లాకును బాలికల కొరకు వినియోగిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు శైలజ తెలిపారు. స్పందించిన కలెక్టర్ టాయిలెట్ బ్లాకు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు అన్ని సబ్జెక్టుల పుస్తకాలు, యూనిఫాం అందినది లేనిది...? ఆంగ్ల బోధన విషయమై అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్యం దిశగా పట్టుదలతో శ్రమించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి మాలతి, సీఎంవో రాజశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ నారాయణరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో ఉపాధ్యాయురాలి మృతి



**పినపాక,ప్రభాతవార్త:** డెంగ్యూ జ్వరం బారిన ఓ ఉపాధ్యాయురాలు మృతి చెందిన ఘటన పినపాక మండలంలో గురువారం చోటు చేసుకుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని గడ్డిగూడెం గ్రామానికి చెందిన పోలెబోయిన ఉమారాణి(40) మణుగూరు మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు విధులు నిర్వహిస్తున్నారు.గత 4 రోజుల క్రితం జ్వరం రావటంతో సీజనల్ వ్యాధి అనుకున్నారు.జ్వరం తీవ్రస్థాయికి చేరుకోవడంతో కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యం పొందుతూ గురువారం మృతి చెందింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలును పరీక్షించిన వైద్యులు డెంగ్యూ,కామెర్లు,టైఫాడ్‌గా తెలినట్లు తెలిపారు.

## నులి పురుగులను పూర్తిస్థాయిలో నివారించడానికి చర్యలు



### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ : జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** 1 నుండి 19సంవత్సరాల ప్రతి పిల్లలకు నులిపురుగు నివారణ మాత్రలు వేయాలని, నులి పురుగులను పూర్తి స్థాయిలో నివారించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ గురువారం అన్నారు. స్థానిక ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణ దినోత్సవానికి కలెక్టర్ హాజరై పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అల్బెండోజల్ మాత్రలు నులిపురుగుల నివారణ చేస్తాయని ప్రతి 6నెలలకు ఒకసారి పిల్లలకు అల్బ ండోజల్ మాత్ర వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తి స్థాయిలో నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ మాత్రల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, బరువు తగ్గడం, కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచ్చునని ఆయన తెలిపారు. జిల్లాలో సుమారు 311317 మంది 1 నుండి 19సంవత్సరాల వయస్సు పిల్లలున్నట్లు ఆయన అన్నారు. ఇందులో 1614పాఠశాలల్లో 189665 మంది పిల్లలు ఉన్నారన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలు వేసేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. పిల్లలు ఆరుబయట వట్టి కాళ్ళతో ఆడుకోవడం, మట్టిలో ఆడి చేతులు కడుక్కోకుండా, భోజనం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం లాంటి వాటివల్ల నులిపురుగులు తయారవుతాయని ఆయన తెలిపారు. ఒకటి నుండి 19సంవత్సరాలలోపు ప్రతి పిల్లలకి మాత్ర వేసేలా చూడాల్సిన బాధ్యత అటు అధికారులు, ఇటు తల్లిదండ్రులదని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా॥ బి మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖర్, సీఎంవో రాజశేఖర్, అదనపు జిల్లా వైద్యాధికారిణి డా॥ ప్రమీల, ప్రాజెక్టు అధికారి డా॥ సైదులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపూర్ హైస్కూల్‌లో ఆర్‌వో ప్లాంట్ ప్రారంభం



**కొత్తగూడెం, ఆగస్టు 3 – ప్రభాతవార్త:** సింగరేణి పీవీకే 5 మైన్ ఏర్పాటుకున్న సోషల్ సెక్యూరిటీ నుంచి చేస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా రుద్రంపూర్ హైస్కూల్‌లో ఆర్‌వో ప్లాంట్‌ను వితరణగా సమకూర్చారు. ఈ ప్లాంట్‌ను ఏరియా జీఎం శాలెంరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు, స్కూల్ సిబ్బందికి తాగునీటి కోసం ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పీవీకే 5 గని ఉద్యోగులు, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం కోటిరెడ్డి, అండర్ గ్రౌండ్ ఏజెంట్ రవీందర్, పీవీకే5 గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, ఎండీ రజాక్, కూసన వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన గవర్నమెంట్ ప్లీడర్లు



**కొత్తగూడెం లీగల్, ఆగస్టు 3 – ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ను పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు గురువారం కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీ ఏపూరి బాబురావు, పీపీ పోసాని రాధాకృష్ణమూర్తి, న్యాయవాదులు జనపరెడ్డి గోపీకృష్ణ, నాగేశ్వరరావు, నల్లమల ప్రతిభలు ఉన్నారు.

## ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి : జేసీ

### ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్



**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఏకాగ్రతతో చదివి ఉన్నతంగా ఎదగాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ఎన్‌ఎస్‌పి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లల పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అలందినది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయునిలా పిల్లలకు క్లాస్ తీసుకున్నారు. చదువు ఎంతో ముఖ్యమని, చదువుతో సమాజంలో గౌరవించబడతారని ఆయన అన్నారు. నచ్చిన సబ్జెక్టును ఎంచుకొని దృఢ సంకల్పంతో రాణించాలన్నారు. మన ముందు ఉన్న లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని పిల్లలకు ఉద్బోధించారు.